

Mahindra LOGISTICS

# నిబంధనావళి

"మీరు కళ్ళు బాగా తెరిచి జాగ్రత్తగా చుట్టూ చూస్తే మీకు ఎల్లప్పుడూ సరైన దారి చూపించే ఒక దీప స్థంభం కనిపిస్తుంది! మీరు చేయాల్సిందల్లా చుట్టూ జాగ్రత్తగా చూడటమే!"

**మెహ్మత్ మూరత్ ఇల్డాన్**

# చైర్మన్ సందేశం



8 నవంబర్ 1945 న టైమ్స్ ఆఫ్ ఇండియాలో మొదటి సారిగా మేము ముద్రించిన ప్రచురణలో M&M వ్యవస్థాపకులు వ్యాపార నిర్వహణలో తమ దార్శనికతను తెలియజేసారు. ఇందులో భారత దేశపు సామర్థ్యాన్ని పారిశ్రామిక అభివృద్ధి దిశగా మళ్ళించాలని తద్వారా దేశ పౌరుల జీవన సామర్థ్యాలను పెంచాలనే తమ కలని ఆవిష్కరించారు.అప్పట్లో స్వాతంత్ర్యం అంచున ఉన్న మన దేశం యొక్క గమ్యం ఉక్కు పురుషులు మరియు స్త్రీల చేతుల్లో దేశం అభివృద్ధి చెందుతుందనే దృఢ విశ్వాసం ఈ వ్యవస్థాపకత స్ఫూర్తికి ప్రధానమైనది. మేము వ్యాపారం ప్రారంభించినప్పటి నుండి మా పేరు ప్రఖ్యాతులు మరియు ఉత్తమ నిర్వహణ వ్యాపార పునాదిగా ఉన్నాయన్నది సుస్పష్టంగా ఉంది.

సరైన దారిలో వెళ్లాలనే మా దృఢ సంకల్పం మమ్మల్ని ఇతరుల కంటే వేరుగా నిలబెడుతున్నది. అది మా కస్టమర్లు, ఇన్వెస్టర్లు, భాగస్వాములు మరియు సంఘాల నమ్మకాన్ని పెంచుతుంది. మేము కొన్ని నిబంధనలను, విలువలను కార్పొరేట్ నిర్వహణ విధానాలను రూపొందించాము. వీటిని ఎవరైనా చూడవచ్చు. ఎందుకంటే మేము సరైన దారిలో ఉన్నామని మరియు ఈ విలువలను సిద్ధాంతాలను ఎల్లప్పుడూ పాటిస్తూ వాటిని నిర్లక్ష్యం చేయమని నమ్ముతున్నాము. మహీంద్రా లాజిస్టిక్స్‌లో, మేము మహీంద్రా గ్రూప్ స్థాపించిన గొప్ప పరంపరని కొనసాగిస్తామని నిబద్ధతతో ఉన్నాము. మేము వృద్ధి చెందే కొద్దీ కేవలం సరైన పనులు చేయటమే కాదు వాటిని సరైన విధానంలో చేయటం పై దృష్టి పెట్టాము. ఇది మరింత ముఖ్యమైనది కదా. ఈ నిబంధనావళిలో మనం అర్థం చేసుకుని ఆచరించవలసిన వాటిని రూపొందించారు. ఇది అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ ప్రవర్తన కనబరిచేందుకు హామీ ఇస్తుంది. దయచేసి ఈ సిద్ధాంతాలను చదివి వీటిని మనసా వాచా కర్మణా ఆచరించండి.

ఈ నిబంధనావళి పట్ల మన సమిష్టి నిబద్ధత మహీంద్రా గ్రూప్ లో మనం ఏర్పరిచిన అత్యుత్తమ ప్రమాణాల కోసం మహీంద్రా లాజిస్టిక్స్ కట్టుబడి ఉన్నదని హామీ ఇస్తుంది. ఈ విధంగా మనం ఉన్నత స్థానానికి చేరుకుంటాం.

అభినందనలతో

**డా. అనీష్ షా**

చైర్మన్

మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్

# MD & CEO సందేశం

మహీంద్రా లాజిస్టిక్స్ లో మేము ఎల్లప్పుడూ సరైన పనులు, సరైన పద్ధతిలో సరైన కారణాల కోసం చేస్తాము. దీని వలన మా స్టేక్ హోల్డర్లందరి కోసం విలువలు సృష్టించే దారిలో ప్రోత్సాహం లభిస్తున్నది. చట్టబద్ధత మరియు ఆశయాల సమాహారంగా విలువలు మరియు సమగ్రతలతో పని చేయటం మనందరి సమిష్టి బాధ్యత వ్యక్తులుగా మనం చేసే పనులు, అవి మంచివైనా లేదా చెడువైనా మన కంపెనీ సంస్కృతిని పేరుని ప్రతిబింబిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందిన కంపెనీగా మహీంద్రా బ్రాండ్ దీనికే ప్రసిద్ధి. అందుకే చేయాల్సిన సరైన పనులని అర్థం చేసుకోవటం మరియు ఇబ్బందులు కలిగించే పరిస్థితులని గుర్తించటం అవసరం. మనం మన ప్రాసెస్ లలో కార్పొరేట్ పనితీరు మరియు ప్రవర్తనల అత్యుత్తమ ప్రమాణాలు గుర్తించి వాటిని ఉత్తమ విలువలు మరియు కార్పొరేట్ నిర్వహణ విధానాలుగా రూపొందించాము. విలువలు పాటిస్తూ సరైన పనులు చేయటం మన నరనరాలలో ఉన్నది. మరియు అది మన కంపెనీ ఆశయం మరియు వ్యాపార నమూనాలో పొందుపరచబడింది.

విజయం సాధించిన, స్థిరమైన బాధ్యతాయుతమైన కంపెనీలలో , మన దార్శనికతని చేరుకోవటంలో మన ఉత్తమ విలువలు మనకు సహాయపడతాయి. మన ఉత్తమ విలువలు మన ప్రవర్తనని తీర్చిదిద్దటానికి మరియు మన నిబంధనావళి చిత్రాన్ని అందించటానికి మన వ్యాపార నమూనాకి రూపం తేవటానికి ఉద్దేశించబడినాయి. మనం ఈ రోజు చూస్తున్న వేగవంతమైన అభివృద్ధి కాలంలో కార్పొరేట్ నిర్వహణ మరియు విలువలు మరింత ముఖ్యం. మనం వృద్ధి చెందే కొద్దీ మనలో ప్రతి ఒక్కరూ విలువలు మరియు మంచి నిర్వహణ పాటించటం చాలా అవసరం. పనులు చేయటం ముఖ్యం. వాటిని సరైన విధానంలో చేయటం ఇంకా చాలా ముఖ్యం. ద మహీంద్రా లాజిస్టిక్స్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (MLLCOC) మనం అర్థం చేసుకోవలసిన మరియు చేయాల్సిన వాటిని నిర్ణయించింది. వాటిని మనసా వాచా కర్మణా పాటించటం ద్వారా కార్పొరేట్ ప్రవర్తన యొక్క అత్యధిక ప్రమాణాలు మనం అందిస్తామని హామీ ఇస్తున్నాం. నియంత్రణ కోసం కాకుండా అత్యుత్తమ ఫలితాలను అందించటానికి రూపొందించబడినది. మంచితనమే మనల్ని గొప్పవారిగా చేస్తుందనే మన నమ్మకం దీనికి తోడయ్యింది. కలిసి కట్టుగా ఉన్నత స్థానానికి చేరుకుందాం.

అభినందనలతో

**రామ్ ప్రవీణ్ స్వామినాథన్**

**మేనేజింగ్ డైరక్టర్** & CEO

మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్



# విషయ సూచిక

I నాయకత్వం నుండి సందేశం

2 ప్రతి చర్యని ముందుకు నడిపే విలువలకు జోడిస్తుంది

4 వ్యాపార నమూనా

6 మా నిబంధనలు – దారి చూపే కరదీపిక

8 కఠిన పరిస్థితులలో ముందుకు సాగటం

9 సంస్థని నియమానుసారం నడిపించటం. చుక్కానిగా ఉండటం

10 నియమాలు అర్థం చేసుకోవటం

11 మా ఆశయం

12 బాధ్యతాయుతం

16 కలువుకొనిపోవటం

20 సమిష్టి కృషి

22 సమగ్రత

34 చురుకుతనం

36 వినూత్నంగా ఆవిష్కరణ

38 లాఘవము

IV వెలుగుని అనుసరించే




పుట . 34
చురుకుతనం
పుట . 36
వినూత్నంగా ఆవిష్కరణ
పుట . 38
లాఘవము

# ప్రతి చర్యని ముందుకు నడిపే విలువలకు జోడిస్తుంది

కాలం మారుతుంది, ఇంకా దానితో పాటు ప్రపంచం మారుతుంది. కానీ సరైన పని చేయటం ఎప్పుడూ పాతబడదు. మహీంద్రా అందుకు సజీవ సాక్ష్యం. మేము ఏ సిద్ధాంతాలు మరియు విలువల ఆధారంగా సంస్థని నిర్మించామో వాటిని టైమ్స్ ఆఫ్ ఇండియా లో 8 నవంబర్ 1945 నాటి మా మొదటి ముద్రిత యాడ్ వివరించింది.

నిబంధనావళి ఏర్పరచటానికి మరియు స్టేక్ హోల్డర్ల పారదర్శకత కోరటానికి చాలా కాలం ముందు మేము కొత్త లక్ష్యాల సాధన కోసం ప్రయాణం ప్రారంభించే ముందు మేము దేనికి కట్టుబడి ఉన్నామనేది ప్రజలకు తెలియజేస్తున్నాము.


THURSDAY — THE TIMES OF INDIA

C.-in.-C. Of French Far East Forces In Saigon

India's Trade With Canada

BRIGHT PROSPECTS

EIRE'S LINK WITH BRITAIN

Mr. de Valera Against Severance

Explosion Affects 600 Villagers

PANAGAR ACCIDENT

CALCUTTA TRAMWAYS PURCHASE

Question Of Agency

KURDISH REVOLT IN IRAQ

Signs Of Extension

SHEEP AND GOAT BREEDING

Scope For Improvement

Indian Shoe Industry

COMMUNAL TROUBLE IN BURDWAN

Images Left On Road

Maritime Conference Delegates

Raid On Tailoring Firm

June 15, 1215

It happened at Runnymede, in England—a memorable event. A group of iron clad barons armed with a lengthy document, faced King John demanding his assent to their proposals. After due amendments, the Articles of the Barons engrossed on parchment, became famous as the 'Magna Carta'. It was the first written exposition of feudal law, looked upon with great veneration as the Charter of individual freedom.

There are yet many unknown charters of liberty to be drawn up and recorded. The medium both of negotiation and record will be paper.

BENGAL PAPER MILLS

# MAHINDRA & MOHAMMED

A significant combination, which represents what might well be termed a cooperative effort to secure for India that industrial development so indispensable to the full realisation of her future dreams.

You have heard of plans, many plans, in this connection. Now comes a positive, concrete and co-ordinated scheme to develop India's resources and raise the standard of living of the masses.

Devised by an Indian business man after a careful three-year study of American wartime achievements, it has secured the support and ready assistance of a group of business men with long experience and a firm faith in their country's destiny.

★

In their anxiety to further the industrial and agricultural development of this country, the founders of this cooperative organisation believe that they must have the support of those who will benefit most—the general public—and to secure that support it is essential that their aims and objects should be generally acceptable.

Here, then, are the principles which will guide their future activities—

*FIRSTLY, encouragement of private enterprise and the initiative of the individual.*

*SECONDLY, belief in the ability of corporate institutions to oppose anti-social trends, such as monopolies and cartels.*

*THIRDLY, recognition of the fact that the labourer is worthy of his hire and that in co-operative working lies the dignity of human toil.*

*FOURTHLY, confidence in the ultimate success of their ventures and in the capacity and aptitude of the people to give effect to them.*

*FIFTHLY, acceptance of the fact that ability is the sole test of merit and advancement and that neither colour, creed nor caste should stand in the way of harmonious working.*

★

What, you will have asked yourself, do MAHINDRA & MOHAMMED propose to do, whom do they represent, and what has all this business moralising got to do with me?

Well, MAHINDRA & MOHAMMED are concerned with what might be termed basic engineering—providing the tools with which to finish the job of India's industrial and agricultural rehabilitation.

That rehabilitation, of course, has a great deal to do with you—for it holds out the promise of a better land for you to live in and a healthier and happier life for you to enjoy.

As to the moralising, it is intended to place on record that MAHINDRA & MOHAMMED, though a business firm, are imbued with a national purpose and a new outlook.

Whom do they represent? As the name implies, this is a joint venture of Hindu and Muslim. The Chairman is Mr. K. C. Mahindra, who has just returned after three years abroad as Head of the Government of India Supply Mission in America.

# MAHINDRA & MOHAMMED

A significant combination, which represents what might well be termed a co-operative effort to secure for India that industrial development so indispensable to the full realisation of her future dreams.

You have heard of plans, many plans, in this connection. Now comes a positive, concrete and co-ordinated scheme to develop India's resources and raise the standard of living of the masses.

Devised by an Indian business man after a careful three-year study of American wartime achievements, it has secured the support and ready assistance of a group of business men with long experience and a firm faith in their country's destiny.

★

In their anxiety to further the industrial and agricultural development of this country, the founders of this co-operative organisation believe that they must have the support of those who will benefit most—the general public—and to secure that support it is essential that their aims and objects should be generally acceptable.

Here, then, are the principles which will guide their future activities —

*FIRSTLY, encouragement of private enterprise and the initiative of the individual.*

*SECONDLY, belief in the ability of corporate institutions to oppose anti-social trends, such as monopolies and cartels.*

*THIRDLY, recognition of the fact that the labourer is worthy of his hire and that in co-operative working lies the dignity of human toil.*

*FOURTHLY, confidence in the ultimate success of their ventures and in the capacity and aptitude of the people to give effect to them.*

*FIFTHLY, acceptance of the fact that ability is the sole test of merit and advancement and that neither colour, creed nor caste should stand in the way of harmonious working.*

★

What, you will have asked yourself, do MAHINDRA & MOHAMMED propose to do, whom do they represent, and what has all this business moralising got to do with me?

Well, MAHINDRA & MOHAMMED are concerned with what might be termed basic engineering—providing the tools with which to finish the job of India's industrial and agricultural rehabilitation.

That rehabilitation, of course, has a great deal to do with you—for it holds out the promise of a better land for you to live in and a healthier and happier life for you to enjoy.

As to the moralising, it is intended to place on record that MAHINDRA & MOHAMMED, though a business firm, are imbued with a national purpose and a new outlook.

Whom do they represent? As the name implies, this is a joint venture of Hindus and Muslims. The Chairman is Mr. K. C. Mahindra, who has just returned after three years abroad as Head of the Government of India Supply Mission in America.


OTHER_MAHINDRA & MOHAMMED_A3_NOTICE_AD

మహీంద్రా గ్రూప్ కొద్ది కాలం కిందనే స్థాపించాయినప్పటికీ మేము ప్రారంభం నుండి ఏ విలువలకు కట్టుబడి ఉన్నామో అవి దృఢంగా అలాగే ఉన్నాయి ఈ ప్రకటనలోని అంశాలు మన వ్యవస్థాపకులా ఆశయాలకు ప్రతిరూపాలు. ఇవి 70 ఏళ్ళ తరువాత కూడా మనకి మార్గదర్శనం చేస్తాయి.



# తీరం చేర్చే

## వ్యాపార నమూనా నిర్మాణ వారధులు



### వ్యూహాత్మక వేదికలు

మేము అగ్రగామి 3PL మరియు ఎంటర్ ప్రయిజ్ మొబిలిటీ కంపెనీలలో ఒక్కరుగా ఉన్నాము. మేము చాలా చురుకైన వాతావరణంలో పని చేస్తాము, అందుకే మేము అందించే సేవల నాణ్యత మరియు ఖర్చుల పట్ల కస్టమర్ల అంచనాలు ఎప్పుడూ పెరుగుతూనే ఉంటాయి. మేము మా పోటీ తత్వాన్ని నిలుపుకోవటానికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నాము.

మన కస్టమర్లకి అత్యుత్తమ నాణ్యత గల వస్తువులు అందించటం మరియు వాటి ద్వారా సరైన పరిష్కారాలు అందించటం ద్వారా ఈ వాతావరణంలో మనం నిలబడగలము మరియు గెలుపు సాధించగలం ఈ దార్శనికత ని సాధించటానికి మనం వీటి ఆధారిత ఉత్పాదకత మీద దృష్టి ఉంచాలి. వనరుల ఆధారిత వస్తువుల బదులు. మనం నాలుగు ఉత్తమ వ్యూహాలపై దృష్టి ఉంచితే వీటిని సాధించగలం.

# దార్శనికత

రూ. 10,000 కోట్ల లాజిస్టిక్ సర్వీస్ ప్రొవైడర్ గా ఎదగాలి
ఆర్థిక సంవత్సరం 2026 నాటికి, వైవిధ్య భరితమైన సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా ఉన్నత ప్రమాణాలు గల కస్టమర్ సేవలు అందించటం వలన ఇది సాధించవచ్చు.

## లాభదాయకమైన మార్కెట్లలో వృద్ధి

- విస్తరణ ఆఫరింగ్
- సమగ్రత పరిష్కారాలు
- కార్యకలాపాలు ప్రావీణ్యత
- డిజిటైజేషన్ వినూత్న ఆవిష్కరణ

## వ్యూహాత్మక వేదికలు

వ్యూహాత్మక నిర్వాహకులు | అసెట్ లైట్ నమూనా | వ్యాపార భాగస్వామి నెట్ వర్క్ | పని చేసేందుకు ఉత్తమ ప్రదేశం



# మా నిబంధనలు – దారి చూపే కరదీపిక

### అభివృద్ధి పథంలో

దీప స్తంభాలు ప్రపంచంలో స్థితిస్థాపకత మరియు మార్గదర్శకత్వాన్ని సూచిస్తాయి. శతాబ్దాలుగా, అవి ఆటుపోట్లలో స్థిరంగా నిలిచాయి.

విశ్వసనీయమైన నావిక ప్రయాణం సాధనంగానే కాకుండా, దారి తప్పిన నావికులని ఆపదల నుండి కాపాడటానికి వెలుగునిస్తుంది. ఆధునిక ప్రపంచంలో దీప స్థంభం అంటే ఆశకి మారు పేరు.

మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్ యొక్క అంకిత భావం కలిగిన నిపుణులైన బృందం సభ్యుడిగా ప్రతి ఒక్కరూ తమ సొంత దారిలో వృత్తిపరంగా మెరుగుపరచుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని నమ్ముతున్నాము.

### కస్టమర్ సంతోషానికి హామీ

మహీంద్రా లాజిస్టిక్స్ నిబంధనావళి (MLLCOC) ఆ ప్రయాణంలో మనకు దారి చూపే దీపస్థంభం. ఇది విధి నిర్వహణ మరియు సహాయం అందించటానికి సంబంధించిన చర్యలు చేపట్టే దిశగా ఒక ఉమ్మడి లక్ష్యానికి అందరిని కలుపుతుంది.

మన కస్టమర్లు, సహోద్యోగులు, వ్యాపార భాగస్వాములు మరియు మనం పని చేసే సంఘాల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పొందటానికి మనం పని చేస్తున్నాము.

ఇది మనం పూర్తి నిజాయితీ మరియు సమగ్రతతో చేస్తాము. మనము పని ప్రదేశాలలో మరియు మన వ్యాపార సంబంధాలలో రోజూవారి పనులలో విలువలు పాటించటానికి కట్టుబడి ఉన్నాము.

### విలువలకు కట్టుబడి ఉండటం

దీప స్థంభం ఎల్లప్పుడూ తప్పిపోయిన ప్రయాణికులకు వారికి సంబంధించిన రేవుకు క్షేమంగా తిరిగి రావటానికి సహాయపడుతుంది.

అదే విధంగా, ప్రతి అడుగులోనూ చేయవలసిన సరైన పని ఏది అని అర్థం చేసుకోవటానికి MLLCOC సహాయపడుతుంది. మన ప్రవర్తన లోనూ మరియు వ్యాపార లావాదేవీలలోనూ నిరంతరం ప్రతిబింబించే ఈ విలువలతో కూడిన ప్రవర్తన ప్రమాణాలుగా ఇవి ఉన్నాయి.

## MLLCOC ప్రాముఖ్యత

సంస్థ పట్ల మన బాధ్యత మరియు దానిలో పని చేసే వారి నుండి ఆశించే వాటి గురించి MLLCOC తెలియజేస్తుంది.

సరైన నిర్ణయాలు తీసుకోవటానికి మరియు మన కస్టమర్లు, షేర్ హోల్డర్లు, సహోద్యోగులు మరియు మనం పని చేసే చోట ఉన్న ఇతర సంఘాల జీవితాలకు మరింత విలువ జోడించే విధంగా పని చేయటానికి ఇది దిక్సూచి లా పని చేస్తుంది.

కంపెనీ మీ నుండి ఏమి ఆశిస్తున్నది అని మరియు ఏది విలువలతో కూడిన ప్రవర్తన మరియు ఏది విలువలతో కూడిన ప్రవర్తన కాదు అని మీకు MLLCOC చెబుతుంది. మనం వ్యాపారం చేసే మరియు అంతకు మించి సంబంధం ఉన్న సంఘాల ప్రజలను అర్థం చేసుకోవటానికి మరియు వారితో కలవటానికి MLLCOC సహాయపడుతుంది. ఇది ఒక సాధారణ చేయాల్సిన మరియు చేయకూడని పనుల మాన్యువల్ కాదు. దీని లక్ష్యం ఎలాగైనా ప్రజలను నియంత్రించటం కాదు.

## ఇది ఎవరికి వర్తిస్తుంది?

ఈ నిబంధనావళి మొత్తం సంస్థని ఒకే వేదిక మీదకు తెస్తుంది మరియు మహీంద్రా కు ప్రాతినిధ్యం వహించే ప్రతి వ్యక్తి తప్పక ఆచరించవలసినది.

మాతో వ్యాపారం చేసే థర్డ్ పార్టీలు మా వెండర్ నిబంధనావళిని తప్పక ఆచరించాలి. ఇది MLLCOC లోని సిద్ధాంతాల ఆధారంగా ఉంటాయి.

MLLCOC లోని ఏ ఒక్క భాగాన్ని ఉల్లంఘించకుండా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే దీని వలన సంస్థకి మరియు ఇక్కడి వ్యవస్థకి తీవ్రమైన ఆర్థిక, కార్యకలాపాల పరమైన, చట్ట పరమైన, మరియు ప్రతిష్టా పరమైన పరిణామాలు ఉంటాయి. దీని వలన సివిల్ మరియు క్రిమినల్ పరిణామాలు కూడా ఉండవచ్చు. ఉల్లంఘించిన పక్షంలో, మేము క్రమశిక్షణ పరమైన చర్యలు చేపడతాము మరియు క్రమశిక్షణ చర్యలలో వర్తించే చట్టాలకు అనుగుణంగా తొలగింపు వరకు మరియు కలిగి ఉండవచ్చు.

## ఇది మనకి ఏ విధంగా ముఖ్యం?

దీర్ఘ కాలంలో మన విజయం, మనం అందించే సేవల నాణ్యత మీద అలాగే ఆ సేవలను కస్టమర్లకు అందించే వారి విలువల మీద కూడా ఆధారపడి ఉంటుంది.

MLLCOC పాటించే వారిగా మనం ఒక సంస్థగా తన చట్టపరమైన మరియు న్యాయ పరమైన బాధ్యతలు నిర్వహించటానికి మనం సంస్థకి సహాయపడాలి.

ఇది చేయడానికి నిబంధనావళి మనకు సహాయం చేస్తుంది ఇది కంపెనీ సంక్షేమానికి భంగం కలిగించే నియమావళికి విరుద్ధమైన పని తీరు లేదా చర్యల ప్రమాణాలను గుర్తించి వాటిని వెలుగులోకి తేవటానికి మార్గదర్శిగా పని చేస్తుంది.

వర్తించే చట్టాలు మరియు నిబంధనావళికి లోబడిన ఒక పబ్లిక్ లిమిటెడ్ సంస్థగా MLLCOCలోని ప్రమాణాలని పాటించటం వలన మనం సరైన దారిలో నడుస్తాము.

# కఠిన సమయాలలో ప్రయాణం చేయటం

దీపస్థంభాలు దారి తప్పిన నావికుల చేయి పట్టుకుని తిరిగి వారిని తీరం వద్దకు తీసుకురావు. అవి వారి మార్గాన్ని కాంతివంతం చేస్తాయి, సరైన మార్గాన్ని.


MLLCOC అనేది ఈ కంపెనీని ఎల్లప్పుడూ గొప్పగా మార్చే మన సంస్కృతికి సంబంధించిన జ్ఞానం.

నిబంధనావళిని అర్థం చేసుకుని ఆచరించటం వలన పని ప్రదేశంలో వివిధ సందర్భాలలో మనకు దారి చూపి ప్రొఫెషనల్స్ గా మనని సరైన దారిలో ఉంచుతుంది.

నిరంతరం కంపెనీకి మేలు చేసే విలువలతో కూడిన మరియు ఆలోచనాత్మక నిర్ణయాలు తీసుకోవటం తేలిక కాదు. దానికి ఆలోచన మరియు ఉద్దేశ్యం కావాలి.

ఏదైనా పని చేసే ముందు మనని మనం ఈ కింద ప్రశ్నలు అడగాలి:

- ఇది MLL లేదా మహీంద్రా బ్రాండ్ పేరుకు నష్టం కలుగజేస్తుందా?
- ఈ నిర్ణయం MLLCOC మరియు కంపెనీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నదా?
- ఇది మన విలువలకు సరితూగుతున్నదా?
- ఇది ప్రజలకు తెలిస్తే లేదా సోషల్ మీడియాలో పోస్ట్ అయితే ఇబ్బందికరంగా ఉంటుందా?
- ఈ నిర్ణయం చట్టబద్ధమైనదేనా?
- ఈ నిర్ణయానికి బాధ్యత వహించడానికి నేను సిద్ధంగా ఉన్నానా?





# సంస్థని నియమానుసారం నడిపించటం. చుక్కానిగా ఉండటం

టీమ్ లీడర్లు మరియు రిపోర్టింగ్ మేనేజర్లకు తమ తమ టీమ్ లకు ఒక ఉదాహరణగా ఉండాల్సిన అదనపు బాధ్యత ఉంటుంది.

కంపెనీ లోని అన్ని స్థాయిలలో, MLLCOC, కంపెనీ విధానాలు మరియు చట్టం అనుసరిస్తాము. రిపోర్టింగ్ మేనేజర్లుగా మేము ఉదాహరణగా నిలవటానికి, నియమాలు పాటించటానికి ప్రయత్నం చేస్తాము.

**మీరు లీడర్ అయితే, పాటించాల్సినవి :**

- పని వద్ద మీరు మరియు ఇతరులు క్షేమంగా ఉండేలా చూసుకోండి.
- మీ టీమ్ MLLCOC మరియు కంపెనీ విధానాల ప్రకారం తమ బాధ్యతలు అర్థం చేసుకునేలా చూడండి.
- మాట్లాడటానికి వెనుకాడని సంస్కృతి కల్పించండి! ఒక లీడర్ గా మీ వద్ద ఉద్యోగులు తమ ఇబ్బందులను నిర్భయంగా ఎటువంటి ప్రతిక్రియ గురించి భయపడకుండా తెలియజేయగల సంస్కృతి.
- వ్యాపార లక్ష్యాలు సాధించటానికి చట్టం, MLLCOC, మన ముఖ్య విలువలు లేదా కంపెనీ సిద్ధాంతాలను పణంగా పెట్టకుండా మీ టీమ్ ని నిరోధించండి.
- భౌతిక ఆస్తులు, ధనం, గోప్య సమాచారం మరియు మేధో సంపత్తి తో సహా కంపెనీ ఆస్తులను కాపాడండి
- మీ పనుల ద్వారా సమగ్రత మరియు నిజాయితీ గల వాతావరణం ఉండేలా చూసుకోండి. దీని వలన మీ టీమ్ నుండి ఏం ఆశిస్తున్నారో స్పష్టమైన సందేశం ఇవ్వగలరు.
- మీరు ఏదైనా MLLCOC లేదా కంపెనీ విధానాల ఉల్లంఘన జరుగుతున్నదని అనుమానిస్తే దిద్దిబాటు లేదా నివారణ చర్యలు తీసుకోండి

# నిబంధనావళి అర్థం చేసుకోవటం: అదే దిక్కులో ప్రయాణం చేయటం

మనం సరైన పనులు సరైన దారిలో చేయటానికి కట్టుబడి ఉన్నాము. మన ఉద్దేశ్యం మరియు ఉద్దేశ్య సిద్ధాంతాలు మనము పనిచేసే వ్యూహాత్మక వేదికల మార్గదర్శక ఫ్రేమ్ వర్క్ అందిస్తాయి.



# మా ఉద్దేశ్యం:
# మనం చేరుకోవాలనుకున్న గమ్యం



## మన దార్శనికత

ఆర్థిక సంవత్సరం 2026 నాటికి రూ. 10,000 కోట్ల లాజిస్టిక్ సర్వీస్ ప్రొవైడర్ గా అభివృద్ధి సాధించాలి. వైవిధ్య భరితమైన సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా ఉన్నత ప్రమాణాలు గల కస్టమర్ సేవలు అందించటం వలన ఇది సాధించవచ్చు.

## మన ఉద్దేశ్యం


### వాణిజ్యాన్ని అభివృద్ధి చేయటం
### సంఘాలు వృద్ధి చెందేలా సాధికారత చేకూర్చటం

లాజిస్టిక్స్ అనేది అందరిని కలిపే ఒక కనపడని దారం. వ్యక్తులు, కంపెనీలు, దేశాలు, వారు ఏది బాగా చేయగలరు, ఇంకా మా ద్వారా ఎలా ప్రపంచాన్ని చేరుకోగలరు అనే విషయంలో ప్రావిణ్యం సంపాదించవచ్చు. వ్యక్తులు, కంపెనీలు, దేశాలు, వారు ఏది బాగా చేయగలరు, ఇంకా మా ద్వారా ఎలా ప్రపంచాన్ని చేరుకోగలరు అనే విషయంలో ప్రావిణ్యం సంపాదించవచ్చు. మనం చేరవేసే ప్రతి పార్సెల్ లో మరియు మనం వేసే ప్రతి ట్రిప్ లో తేడా చూపించటానికి మనం కృషి చేస్తున్నాము. ఇది అందరికీ శ్రేయస్సును తెస్తుంది. మన ఆర్థిక వ్యవస్థని పుంజుకునేలా చేయగలం మనం ఇంకా చాలా చేయగలం మనం జీవితాలను మార్చగలము అవి మన వ్యాపార భాగస్వాములవి కావచ్చు, డ్రైవర్లు, వారి కుటుంబాలు లేదా పెద్ద సంఘాలవి కావచ్చు. మనం వెళ్ళే దారిలో ప్రతి మైలుకు చిరునవ్వులు వెదజల్లుతాము

# 1. బాధ్యతాయుతం

## ప్రయాణాన్ని సరైన దిశలో సాగించటం

బాధ్యత అంటే ఎవరూ చూడనప్పుడు కూడా సరైన పనులు చేయటం. మన లాంటి వ్యాపారులు మరియు కలిసి పని చేసే అనుబంధ సంస్థలు జాగ్రత్తగా తమ ఎంపికలు చేసుకుని ఎక్కువ మందికి లాభదాయకంగా ఉండే నిర్ణయాలు తీసుకోవాలి.



# భద్రత ముందు

ఇబ్బందిలో ఉన్న ప్రతి ప్రయాణికుడిని దీప స్థంభం కాపాడినట్లు, మన నిబంధనావళి మార్గదర్శనం కావలసిన ప్రతి ఒక్కరికి భద్రతా సూచకం. చివరిగా, కంపెనీ స్టేక్ హోల్డర్లు, దాని వ్యక్తులు భద్రంగా ఉన్నప్పుడు, మరియు వారి సమస్యలు పట్టించుకున్నప్పుడు మాత్రమే ఆ కంపెనీ నిజంగా గెలుస్తుంది. MLL లో భద్రత చాలా కీలకమైనది ఎందుకంటే మేము ప్రజలు, వారి బాగు గురించి ఆలోచిస్తాము. మనం ఎల్లప్పుడూ ఒకరి గురించి ఒకరు పట్టించుకుంటాము మరియు అందరూ ఇంటికి క్షేమంగా చేరేలా చేసుకుంటాము.

## మన విధానం

మనం మన ఉద్యోగులు మరియు మన కేంద్రాలకు వచ్చే వారి కోసం గాయాలు కాని విధంగా పని ప్రదేశాన్ని రూపొందించి, నిర్వహిస్తున్నాము. మన విలువలు మరియు సహానుభూతి కారణంగా మనం ఈ విధంగా ఉన్నామని మన లీడర్లు అర్థం చేసుకున్నారు. అందుకే టీమ్ లోని వ్యక్తులకు బాధ్యతాయుతమైన ఉన్నత స్థాయి భద్రతా అందిస్తున్నారు. మన సహచరుల మరియు మనం నివసిస్తున్న మరియు పని చేస్తున్న ప్రదేశాల సంఘాల ప్రజల భద్రత, గౌరవం మరియు సంక్షేమం పట్ల మనం రాజీ పడే అవకాశమే లేదు.

## మన నిబద్ధత

- మన ప్రదేశాలు అన్నీ ఆరోగ్యం మరియు భద్రతలకు సంబంధించి అన్ని దేశీయ చట్టాలను పాటిస్తాయి మరియు మన వారి కోసం భద్రమైన పని వాతావరణం కల్పించటంలో ప్రాధాన్యత ఇస్తాయి.
- మనం మన నిఘాని రెట్టింపు చేస్తున్నాము మరియు ఒక్కొక్కటిగా ప్రమాద కారకాలను తెలుసుకుని తొలగిస్తున్నాము. సంపూర్ణ భద్రత పనితనం మెరుగుపరచటానికి ఉత్తమ విధానాలను ప్రవేశపెడుతున్నాము.
- ప్రతి ఉద్యోగి, స్థాయి, పనితో సంబంధం లేకుండా మన ప్రాంగణంలో సురక్షితం కాని పని లేదా ప్రమాదభరితమైన పనులను నిరోధించటానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నాము
- మేము మరింత వేగవంతమైన మరియు సమగ్రమైన భద్రతా సంఘటనల పై మా నివేదికలు చేసే పనిలో ఉన్నాము.
- మా విధానాలు మరియు పద్ధతులు మా ఉద్యోగుల బాగు మరియు మా పని నాణ్యతలను రక్షించే విధంగా రూపొందించబడినాయి. మా వారి మరియు పని ప్రదేశం భద్రత విషయంలో మేము డబ్బు విషయంలో రాజీ పడము.
- పని వద్ద మన సామర్థ్యం లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా వస్తువు లేదా కార్యకలాపాలను దూరంగా ఉంచుతాము.
- పని ప్రదేశం వద్ద హింసకు దారి తీసే మాటల లేదా చేతలను మేము అనుమతించము.
- మా కాంట్రాక్టర్లు మరియు ఇతర థర్డ్ పార్టీలు ఇదే స్థాయి ఆరోగ్య మరియు భద్రత రక్షణను పాటించటానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నాము.

### మొదటగా భద్రత అనే విలువని పాటించటానికి కొన్ని ఉదాహరణలు

- నియమ నిబంధనలు, భద్రతా విధానాలు మరియు పద్ధతులని అర్థం చేసుకుని వాటిని పాటించాలి.
- సురక్షితం కానీ లేదా సరిగా లేని పనులు లేదా కార్యకలాపాలు ఆపండి.
- అన్ని వేళలా వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరించండి
- అత్యవసర పరిస్థితులలో ఏమి చేయాలో తెలుసుకోండి.
- మద్యం లేదా డ్రగ్స్ సేవించకుండా పనిలోకి రావాలి.
- ప్రమాదకర పదార్థాల వద్ద పని చేసేటప్పుడు సరైన రక్షణ ఉండేలా పర్యవేక్షణ చేయండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ ("స్పీక్ అప్") లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# సుస్థిరత

కాంతివంతంగా మెరిసే దీపస్తంభాల లాగా, మా వాతావరణం విలువైనది మరియు మేము దానిని చాలా జాగ్రత్తగా ఉంచుతాము. మా వాతావరణం మరియు పర్యావరణం కాపాడటం మా బాధ్యత అని మేము భావిస్తున్నాము. సుస్థిర వ్యవస్థలు రూపొందించి అమలు చేయటం ద్వారా మా సహజ వనరులని కాపాడటం మరియు కార్బన్ వ్యర్థాలు తగ్గించటం ద్వారా ఇవి చేస్తున్నాము,. దీర్ఘ కాలంలో విలువను సృష్టించగల సాంఘిక మదుపు ద్వారా మేము సంఘాలను ప్రభావితం చేస్తున్నాము.

## మన విధానం

మా వాతావరణం లో మరియు మేము పని చేసే సంఘాలలో మంచి మార్పు తీసుకురావటానికి మేము కట్టుబడి ఉన్నాము. అందుకే శుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన వాతావరణం కలిగించే చర్యలపై దృష్టి పెట్టాము.

## మన నిబద్ధత

- మంచి కోసం మార్పులు తేవటానికి కార్బన్ వ్యర్థాలు తగ్గించటంలో మరియు సహజ వనరులు పెంచటానికి పూర్తి శ్రద్ధతో పనిచేసే అన్ని పర్యావరణ అవకాశాలను మేము వినియోగించుకుంటాము.
- మా కార్యకలాపాల ప్రక్కనే ఉండే సంఘాల మీద మా ఆపరేషన్స్ యొక్క వాతావరణ ప్రభావం తగ్గించటానికి మేము పనిచేస్తున్నాము. నీరు, వ్యర్థాలు మరియు శక్తి సమగ్ర నిర్వహణ మరియు మా ప్రదేశాలు మరియు ఆపరేషన్స్ నుండి కాలుష్య నివారణ ద్వారా మేము ఇది చేస్తున్నాము.
- మేము మా కస్టమర్లకు భద్రమైన, శుభ్రమైన మరియు సమర్థవంతమైన సేవలు రూపొందించి అమలు చేసేందుకు మా సాంకేతిక సామర్థ్యాలని ఉపయోగిస్తున్నాము.
- జీవ వైవిధ్యం మీద మా వ్యాపార కార్యకలాపాల వలన జరిగే ప్రభావానికి మేమె బాధ్యులమని భావిస్తాము.
- పర్యావరణ సమతుల్యం కాపాడటానికి, అరుదైన సహజ వనరులని కాపాడటానికి కాలుష్య నివారణకు అన్ని ప్రయత్నాలు చేస్తాము.
- జోక్యం మరియు సామజిక మదుపు బాధ్యతాయుతంగా నిర్వహించే విధంగా మా CSR కార్యక్రమాలు రూపొందించాము.

### సుస్థిరత అనే విలువని ఆచరించటానికి ఉదాహరణ

- వీలైన ప్రతి చోటా నీరు, విద్యుత్ వంటి వనరులను రక్షించటం.
- వ్యర్థాలు తగ్గించటం మరియు తొలగించటం
- మా ఉద్యోగాలకు సంబంధించి వర్తించే చట్టాలు, పర్మిట్ లు, అవసరాలు మరియు విధానాలు అనుసరించటం.
- పూర్తి శ్రద్ధతో CSR కార్యకలాపాలలో పాల్గొనటం
- వార్యావరణ చట్టాలు మరియు నిబంధనలు పాటించినట్లు హామీ కోసం స్టేక్ హోల్డర్లు మరియు సంఘాలను పాల్గొనేలా చేయటం.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# మానవ హక్కులు

అభివృద్ధి కోసం అవకాశాలు ఎంచుకోవటం ప్రతి వ్యక్తి హక్కు అని మేము నమ్ముతాము. ఇందుకు దోహదపడే విధంగా జీవిస్తున్నాము మరియు పని చేస్తున్నాము. MLL మానవ హక్కులని ప్రోత్సహిస్తుంది మరియు మా వారు మరియు సంఘాల పట్ల వ్యవహారించే విషయంలో వర్తించే అన్ని చట్టాలకు కట్టుబడి ఉంటాము.

## మన విధానం

మేము బాల లేదా బలవంతపు కార్మికులని అనుమతించము. లేదా ఏ విధమైన థర్డ్ పార్టీ కార్మికులపై ఏ విధమైన బలవంతం, భౌతిక శిక్ష లేదా హింస అనుమతించము.

స్వేచ్ఛా మరియు సంఘటిత బేరసారాల సందర్భంలో మేము థర్డ్ పార్టీ కార్మికుల హక్కులని గౌరవిస్తాము. మేము వ్యవసాయ చట్టాలని పాటిస్తాము మరియు మా వ్యాపార భాగస్వాముల నుండి అదే ఆశిస్తాము. మానవ హక్కులని కాపాడటం మరియు అందించటం మా ఉద్యోగుల విధానాలకు కీలకం.

## మన నిబద్ధత

- మేము సప్లయర్లు మరియు ఇతర థర్డ్ పార్టీలతో వ్యాపారం కోసం పరస్పర సహకారం అందిస్తాము. అయితే అందుకు వారు ఉన్నత ప్రమాణాలు గల వ్యాపార ప్రవర్తన విలువలు కన్నబరచాలి.
- మేము మాకు వర్తింపచేసే ప్రమాణాలు ఈ థర్డ్ పార్టీలు అర్థం చేసుకుని ఆచరించేలా మేము చర్యలు తీసుకుంటాము. మాతో వ్యాపారం చేసే వారి నుండి ఇదే ఆశిస్తాము.
- మేము మా కాంట్రాక్టులు మరియు అగ్రిమెంట్ లలో మేము ఆశిస్తున్న వాటిని తెలుపుతాము మరియు వాటిని పాటిస్తామని హామీ ఇస్తున్నాము.
- మాకు ఆమోదయోగ్యమైన ప్రవర్తన, విధానాలు, పద్ధతుల ప్రమాణాలపై మేము మా ఉద్యోగులకు క్రమం తప్పకుండా శిక్షణనిస్తాము.
- మానవ హక్కులను గుర్తించి గౌరవించే అన్ని వర్తించే అన్ని చట్టాలను మా ఉద్యోగులు పాటించాలని ఆశిస్తున్నాము. మేము బలవంతపు మరియు వెట్టి చాకిరిని ఖండిస్తున్నాము మరియు బాల కార్మికులని ఉపయోగాన్ని కఠినంగా నిషేధిస్తున్నాము.
- సప్లై చెయిన్ లోని మా వెండర్ లు మరియు వ్యాపార భాగస్వాములతో వ్యవహారం చేసే ఉద్యోగులు, మనము ఆశిస్తున్నది వారికి తెలియచెప్పటానికి, వారిని పర్యవేక్షించడానికి మరియు ఏదైనా పాటించక పోతే రిపోర్ట్ చేయటానికి ఏర్పరిచిన విధానాలు పాటించాలి
- మేము సమానావకాశాలు అందించే యజమానులం మరియు నిష్పక్షపాతముగా వేతనాలు చెల్లించటానికి కట్టుబడి ఉన్నాము.

### మానవ హక్కులు విలువను పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- పిల్లలని, బలవంతపు కార్మికులని అక్రమంగా పనిలో పెట్టుకోవటాన్ని లేదా ఏ ఇతర రూపం లో మానవ హక్కుల ఉల్లంఘనని సహించటాన్ని నిరాకరిస్తున్నాము
- సంభావ్య వ్యాపార భాగస్వాములపై తగిన శ్రద్ధ చూపుతాము.
- కాంట్రాక్ట్ ప్రకారం పాటిస్తామని హామీ ఇస్తున్నాము.
- MLL సైట్ల దగ్గర పని చేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ సిబ్బంది పట్ల మరియు వారిని ఎలా నిర్వహిస్తున్నారో అనే దాని పట్ల అప్రమత్తంగా ఉంటాము.
- మా వ్యాపార భాగస్వాములు మా ప్రవర్తన నియమావళి పాటించేలా చూస్తాము
- థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ సిబ్బందిలో ఏదైనా భయం గొలిపే ప్రవర్తన చూస్తే ఆ దుష్ప్రవర్తన ని రిపోర్ట్ చేయటం.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# 2. కలుపుకొనిపోవటం

## ప్రోత్సహం కలిగించటం బోర్డు పై వ్యక్తిత్వం

ఒక సంస్థగా, మేము మా వృత్తిపరమైన కార్యకలాపాలలో యోగ్యత మరియు అంకిత భావం కీలకమని భావిస్తున్నాము. ఈ విధంగా, మేము జాతి, నేపధ్యం, సామాజిక స్థితి మరియు ఇతర వివక్షాపూరిత అంశాలతో సంబంధం లేకుండా టీమ్ లోని ప్రతి ఒక్కరి ఐడియాలను మరియు ప్రయత్నాలను స్వాగతిస్తాము.



# వైవిధ్యం మరియు కలుపుకొనిపోవటం

కష్టపడి పని చేసే వారు ఎక్కడ నుండి వచ్చినా, దానితో సంబంధం లేకుండా అవకాశాలు ఇవ్వబడతాయి. గౌరవం, ఆదరణ విషయంలో రాజీ పడము. వ్యక్తులు అత్యుత్తమ పనితీరు ప్రదర్శించేలా ప్రోత్సహించేలా వైవిధ్యం మరియు కలివిడి సంస్కృతి పెంపొందించేలా తగిన చర్యలు తీసుకుంటాము.

## మన విధానం

మేము వైవిధ్యత మరియు కలివిడి కారణంగా ప్రసిద్ధి పొందిన సంస్థని నిర్మిస్తున్నాము. ఇక్కడ వ్యక్తులందరూ గౌరవం పొందుతారు మరియు నిర్మాణాత్మకంగా పనిచేస్తూ సమిష్టిగా కంపెనీ విజయానికి దోహదం చేస్తారు.

మా టీమ్ లోని వారు వివిధ జాతులకు సంబంధించిన వారు మరియు తమ జీవిత అనుభవాలను మా కస్టమర్లకు ఉత్తమ సేవలు అందించటానికి వినియోగిస్తారు. అత్యుత్తమ ఫలితాలు సాధించటానికి వ్యక్తిత్వాన్ని ప్రోత్సహించే పని వాతావరణాన్ని మేము కలిసి కట్టుగా నిర్మించి కొనసాగిస్తాము.

## మన నిబద్ధత

- మేము వైవిధ్యత మరియు కలివిడి కారణంగా ప్రసిద్ధి పొందిన టీమ్ ని నిర్మిస్తున్నాము. ఇక్కడ వ్యక్తిత్వం గౌరవం పొందుతుంది మరియు సంబంధాల మీద ఎక్కువ దృష్టి పెడుతుంది.
- వివిధ నేపథ్యాలు మరియు దృష్టి కోణాల నుండి వచ్చిన వారితో కలిసి పోయి పని చేయటం వలన మేము వినూత్న ఆవిష్కరణలతో ముందు ఉన్నాము.
- మేము కలివిడిగా ఉన్న టీమ్ లతో కలిసి పని చేస్తున్నప్పుడు మేము సొంతమనే భావాన్ని పెంపొందిస్తాము. దీని వలన అత్యుత్తమంగా పని చేయటానికి మనందరికి ప్రోత్సాహం లభిస్తుంది. అప్పుడు మన విలువలు మరియు లక్ష్యం అమలులోకి వస్తాయి.
- ప్రతి వ్యక్తి కి గౌరవం ఇచ్చే, సమానత్వం కలిగిన మరియు కపటం లేని వాతావరణాన్ని మేము ప్రోత్సహిస్తున్నాము.
- మేము ఒకరి అభిప్రాయాలు మరొకరు గౌరవించి వాటికి విలువ ఇస్తాము మరియు ఉద్యోగులు తమ ప్రవర్తనలో కలివిడితనంతో మరియు నిస్సంకోచంగా ఉండేలా మేము వారిని ప్రోత్సహిస్తాము.
- మేము ఒకరి జ్ఞానము మరియు అనుభవం మరొకరు ఉపయోగించుకుని తగిన పని వాతావరణం సృష్టిస్తాము
- మేము అన్ని కార్మిక చట్టాలను పాటిస్తాము మరియు ఉద్యోగుల అసోసియేషన్ స్వేచ్ఛను, కలిసికట్టుగా బేరసారాలు చేసే హక్కును మరియు అన్ని ఇతర పని ప్రదేశం హక్కులని గౌరవిస్తామని హామీ ఇస్తున్నాము.

### వైవిధ్యత మరియు కలివిడితనం విలువ పాటించటానికి కొన్ని ఉదాహరణలు

- ఉద్దేశ్యపూర్వక మరియు నిరంతర చర్యల ద్వారా అందరికి సంబంధించినది అనే భావం కలిగించటం.
- మేము ఒకరిని ఒకరు అంగీకరించమని మరియు తేడాలను గౌరవిస్తున్నామని చూపించటం
- ఇతరులలో, వారి గుర్తింపుగా ఉండే ఏకైక లక్షణాలకు విలువ ఇవ్వటం
- కంపెనీ సంస్కృతిని తన సొంతంగా ప్రదర్శించి ఒకరిలో ఒకరు ఉత్తమ పనితనాన్ని బయటకు తీసుకురావటం.
- ఒకరి అభిప్రాయాలని మరొకరు గౌరవించి విలువ ఇవ్వటం
- టీమ్ లో తెలియకుండా ఉన్న ఏదైనా పక్షపాతాన్ని తొలగించటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# వేధింపులు మరియు వివక్షణకు గురిచేయడం నివారించటం

దీపస్తంభాలు ఎప్పుడూ వివక్ష చూపని విధంగా, MLLCOC వేధింపు రహిత పని ప్రదేశం పట్ల మా నిబద్ధతను సాకారం చేస్తున్నాయి. ఇది టీమ్ లోని ప్రతి సభ్యుడిని సమాన అవకాశాలు కల్పించే పని వాతావరణం సృష్టించటంలో భాగస్వామి కావలసిందిగా ప్రోత్సహిస్తుంది. ఇక్కడ అందరూ కలిసి ఉన్న భావన పొందుతారు.

## మన విధానం

టీమ్ లోని ప్రతి సభ్యుడు తమ జీవిత ఎంపికలు, వారు వచ్చిన చోటు మరియు జాతి లేదా వారి సామజిక బృందం తో సంబంధం లేకుండా గౌరవాన్ని మరియు ఆదరాన్ని పొందుతారు. మా ఉద్యోగ నిర్ణయాలు కేవలం విద్యార్హతలు, కౌశలం, పని తీరు మరియు కంపెనీ యొక్క వ్యాపార అవసరాల మీద ఆధారపడి ఉంటాయి. మేము మా సహాయకుల పట్ల జాతి, రంగు, మతం, లింగ భేదం, లైంగిక కారణాలు, వివాహ స్థితి, వయసు, శారీరక వైకల్యం, లింగ గుర్తింపు లేదా అభివ్యక్తి, మిలిటరీ లేదా అనువజ్ఞులైన స్థితి లేదా ఇతర వర్గీకరణల ఆధారంగా వివక్ష చూపము.

వేధింపు లేదా దూషణ, కించ పరచటం లేదా భయం గొలిపే ప్రవర్తన పని ప్రదేశంలో అనుమతించబడదు. ఏవైనా సమస్య లేవనెత్తిన వారిపై ప్రతీకార చర్య! అటువంటి ప్రవర్తన పై తప్పకుండా రిపోర్ట్ చేయండి. ఆ;అలాగే దీనిని మా విలువలు మరియు MLLCOC ఉల్లంఘన గా వర్గీకరించాలి.

## మన నిబద్ధత

- వేధింపు మరియు వివక్ష రహితమైన గౌరవప్రదమైన పని ప్రదేశాన్ని కల్పించటం. ఇందుకు మన చర్యలు మన చుట్టూ ఉన్న వారిపై ఎటువంటి ప్రభావం చూపుతాయన్నది తెలుసుకోవాలి.
- ఏ రూపం లోనైనా వివక్ష లేదా వేధింపు అనుమతించకపోవటం మరియు అటువంటి అసంగతమైన ప్రవర్తన పై రిపోర్ట్ చేయటం ద్వారా మనం మంచి పని వాతావరణం కల్పించటం లో మన వంతు పని చేయవచ్చు.
- మనలో ప్రతి ఒక్కరు మనుషులకు విలువనిచ్చే వాతావరణం ఏర్పడటానికి బాధ్యత వహించాలి. –సరి కాని ప్రవర్తనకు గురైన బాధిత వ్యక్తికి పని ప్రదేశంలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది.
- సమాన అవకాశాలు అందించే యజమాన్యంగా మేము జాతి, రంగు, మతం, లింగ భేదం, లింగ గుర్తింపు మరియు/లేదా అభివ్యక్తి కారణాలు, శారీరక వైకల్యం, యూనియన్ తో అనుబంధం, లైంగిక కారణాలు, వయసు, అనువజ్ఞులైన స్థితి, పౌరసత్వం లేదా ఏ ఇతర స్థితి ఆధారంగా వివక్ష చూపటం నిషేధిస్తున్నాము.
- ప్రతి రోజూ ఉత్తమ పనితనం చూపటానికి ప్రతి ఒక్కరికి వేధింపు లేదా వివక్ష రహిత పని ప్రదేశం తగినది.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

## మన నిబద్ధత

- ఇబ్బందికర పని వాతావరణం కల్పించే మాటలు లేదా చర్యలు వేధింపు కిందకు వస్తాయి. కొన్ని ఉదాహరణలు
  - **మాటలద్వారా:** లింగ భేదం, జాతి లేదా కులం మీద జోక్స్ లేదా వెటకారం; వ్యక్తి శరీరం గురించి కామెంట్స్.
  - **శారీరకం:** అవసరం లేకుండా ముట్టుకోవటం, లైంగికంగా చొరవ చూపటం లేదా ఎదుటి వ్యక్తి సంకోచపడేలా లేదా భయ పడేలా ఉన్న ఏ విధమైన శారీరక ప్రవర్తన.
  - **దృశ్య పరమైన :** లైంగికంగా లేదా జాతి పరంగా విషయాల లేదా అవమానకర కంటెంట్, పోస్టర్లు, కార్టూన్ లు లేదా పోర్నోగ్రఫీ చిత్రాలు; అశ్లీల భంగిమల అంగీకారం కాని సర్క్యులేషన్
- లైంగిక వేధింపులకు సంబంధించిన ఏవైనా ఫిర్యాదుల విషయంలో, ఏవైనా లైంగిక వేధింపుల సందర్భంలో దానిని సరైన రీతిలో సున్నితంగా మరియు వేగవంతంగా పరిష్కరించటానికి కంపెనీ తగిన విధానాన్ని రూపొందించింది. దయచేసి పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ పై విధానాన్ని చూడండి. ఇది కంపెనీ ఇంట్రానెట్ – ద హైవ్ పై లభిస్తున్నది.

### వేధింపులు మరియు వివక్ష నివారణ విలువ పాటించటం పై కొన్ని ఉదాహరణలు

- ఇతరులు మీ మాటలు మరియు చర్యలు ఎలా అర్థం చేసుకుంటున్నారో చూడండి.
- ఇతరులని కించ పరిచే, బెదిరించే లేదా భయపెట్టే ప్రవర్తన నివారించటానికి తక్షణ చర్య చేపట్టండి.
- వేధింపు మరియు వివక్ష కు సంబంధించిన అన్ని సంఘటనలు రిపోర్ట్ చేయండి.
- ఇతరుల పట్ల గౌరవం మరియు ఆదరంతో ఉండేలా ప్రవర్తించండి.
- తేడాలను గౌరవించి అందరినీ సమన్యాయంతో చూడండి.
- మీరు తీసుకునే నిర్ణయాలపై మీ మనోభావాలు, తెలియని పక్షపాత ధోరణులు మరియు ప్రాధాన్యతల ప్రభావం పడకుండా చూసుకోండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.


# 3. సహకారం అందించటం

## అందరిని భాగస్వాములు చేయటం డెక్ మీద

వ్యక్తులు మరియు వారి విభిన్న అనుభవాలు కలిసి మాట్లాడుకున్నప్పుడు కొత్త ఆలోచనల ప్రవాహం ఏర్పడుతుంది. ఉమ్మడి లక్ష్యాలు సాధించటానికి సహకారం కీలకమైన అంశం. దృఢమైన టీమ్ తయారు చేయటానికి ఇది అత్యావశ్యక అంశం



# సహకారం



అంతర్గత మరియు బాహ్య స్టేక్ హోల్డర్లు మన ప్రయాణంలో భాగం. మేము ఫలితాలు మెరుగుపరచడం మీద దృష్టి పెట్టాము మరియు ప్రతి రోజూ కొత్త అభివృద్ధి పారామితులు సాధించటం పై మేము దృష్టి సారించాము.

## మన విధానం

అంతర్గత మరియు బాహ్య స్టేక్ హోల్డర్లను ఒకే యూనిట్ గా నిర్వహించటానికి మేము మా వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి మా అందరి బలంతో చాలా సాధిస్తాము. మా నిర్ణయాలలో, మేము వివిధ అంతర్గత స్టేక్ హోల్డర్ల ప్రాధాన్యతలు మరియు అవసరాలకు ప్రాధాన్యత ఇస్తాము. ఇవి మా పని పరిధిలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం కలిగి ఉంటాయి.

మా బాహ్య స్టేక్ హోల్డర్ల కోసం నిరంతరం విలువలు కల్పిస్తాము. దీనిలో అంతర్గత స్టేక్ హోల్డర్ల పట్ల సేవాభావం మరియు సహానుభూతి, అవగాహనలు కలిగి ఉంటాయి. మా కార్యకలాపాలలో దగ్గర సంబంధం కలిగి ఉన్న వెండర్లు మరియు వ్యాపార భాగస్వాములతో కలిసి పని చేస్తాము. వారు మా వ్యాపార కార్యకలాపాలు బాగా నిర్వహించటం కోసం ఇలా చేస్తాము.

## మన నిబద్ధత

- కలిసికట్టుగా మేము సహకారం అందించుకుని ఇతరులకు ప్రేరణ కలిగించేలా నిరంతరం మెరుగు పరచుకుంటూ వృద్ధి పొందుతూ మేము చేసే పని గురించి గర్వ పడేలా పని వాతావరణాన్ని కల్పిస్తాము.
- మేము ఒక టీమ్ గా ఉమ్మడి లక్ష్యాల కోసం పని చేస్తాము మరియు ముందుగానే వ్యక్తిగత బాధ్యతలు నిర్ణయించుకుంటాము.
- మేము ఒకరి బలాలు మరియు బలహీనతలు అర్థం చేసుకుంటాము, తెలివిగా పని చేయటానికి కృషి చేస్తాము మరియు డిపార్ట్ మెంట్ లు, విధులు, స్థాయిలు మరియు పనులలో గట్టి బంధం పెంపొందించుకోవడం పై దృష్టి పెట్టాము. –
- మేము విడివిడిగా పని చేసినప్పటి కంటే ఉత్తమ ఫలితాలను అందిస్తాము.
- మేము, కలిసి కట్టుగా ఉద్యోగులు ఒకరినొకరు నమ్మి వారి సమక్షంలో నిర్భయంగా ఉండే లాంటి సంస్కృతిని కల్పిస్తాము.
- మేము మా వెండర్ ప్రవర్తన నియమావళి లో రూపొందించిన నియమాలు ఖచ్చితంగా పాటించే వెండర్ లతో కలిసి ఉంటాము మరియు వారితో న్యాయబద్ధంగా వ్యవహరిస్తాము.

### సహకారం విలువ పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- ఒకరి బలం ఒకరు గుర్తించి వాటిని బాగా ఉపయోగించుకోవడానికి అవకాశాలు గుర్తించటం.
- మీరు విడిగా చేస్తున్న పనిని ఇతరులు చేస్తున్న దానితో పోల్చి అంచనా వేయండి.
- ఇతర డిపార్ట్ మెంట్ లు మరియు విధుల పట్ల అంతర్గత కస్టమర్ షిప్ యొక్క సేవా భావం పెంపొందించుకోవాలి.
- టీమ్ స్పిరిట్ పెంపొందించుకోవాలి మరియు విశ్వాసం పెంపొందించుకోవాలి
- తెలివిగా పనిచేయటానికి ఇతర డిపార్ట్ మెంట్ల సహకారం తీసుకోవాలి సమయం మరియు శ్రమ వృథా కాకుండా వారి సహకారం తీసుకోవాలి.
- సానుకూల ఫలితాలు సృష్టించటం కోసం ఇతర డిపార్ట్ మెంట్లతో వివాదాలు నివారించండి.
- టీమ్ లోపల ఉమ్మడి లక్ష్యాలు మరియు ఆశయాలు సాధించటం పై దృష్టి ఉంచాలి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్)" లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# 4. సమగ్రత

## మన చర్యలు సమన్వయము చేసుకోవటం సరైన సమయానికి పరీక్షించబడిన విలువలు

సమయంతో పాటు మారని దృఢమైన, నైతిక మరియు ధర్మమైన విలువల వ్యవస్థ, మా కంపెనీ గుర్తు. ఇది అన్ని ప్రమాణాలలో మంచిది. సరైన ఉద్దేశ్యాలు కలిగి ఉంది సరైన పనులు చేయటం వలన మనం సాధించిన విజయం మనకి తగినది అని చాటుతుంది.



# ప్రయోజనాల ఘర్షణ

> స్థిరమైన సంస్థగా, కంపెనీ ప్రయాణంలో మదుపు చేసిన వారి పట్ల పారదర్శకత మరియు బాధ్యత చూపటంలో ఎటువంటి రాజీ లేదు. మా నిర్ణయాలు మరియు చర్యలలో కేవలం అధిక ప్రమాణాల విలువలు మాత్రమే పాటిస్తాము.

## మన విధానం

సంస్థలోని ప్రతి ఒక్కరు కంపెనీ ఉత్తమ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకునే సమయంలో మా షేర్ హోల్డర్లు, కంపెనీ మరియు ఒకరి పట్ల ఒకరు బాధ్యతగా ఉండాలి.

ఒక పరిస్థితి మీ వ్యాపార నిర్ణయాలను దెబ్బతీసినప్పుడు ప్రయోజనాల మధ్య ఘర్షణ ఏర్పడవచ్చు లేదా కంపెనీ ప్రయోజనాల కంటే మీ ప్రయోజనాలు లేదా మీ దగ్గర వారి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావచ్చు. ఏదైనా పరిస్థితులలో కంపెనీ పట్ల మీ బాధ్యత మరియు మీ వ్యక్తిగత అవసరాల మధ్య ఘర్షణ ఏర్పడితే దానిని నివారించటం, పరిష్కరించటం, తెలియజేయటం లేదా రిపోర్ట్ చేయటం అవసరం. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. మాకు ఏ రాజకీయ సంస్థతో సంబంధం లేదు మరియు మా నిర్ణయాల మీద ఎటువంటి రాజకీయ ప్రభావం ఉండదు.

## మన నిబద్ధత

- మేము ఎప్పుడూ వ్యక్తిగత,సామాజిక, రాజకీయ, ఆర్థిక లేదా ఇతర వ్యాపారేతర ప్రయోజనాలు మా నిర్ణయాలను కప్పివేయటానికి లేదా మా వ్యాపార నిర్ణయాలు మార్చటానికి అనుమతించము.
- మా విధుల పరిధికి అవతల ఏవైనా పనులు చేసేటప్పుడు కంపెనీ వనరులు లేదా ప్రతిష్ఠకి భంగం వాటిల్లే లాగా ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా చూసుకోవటం మా బాధ్యత.
- కంపెనీ ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ విధమైన వృత్తి, శిక్షణ, ఉద్యోగం, కన్సల్టెన్సీ, వ్యాపార లావాదేవీ లేదా డైరక్టర్, ట్రస్టీ, ఆఫీసర్, లేదా అడ్వైసరీ బోర్డు సభ్యుడిగా పనిచేయటం తో సహా ఏ ఇతర కార్యకలాపాలు చేపట్టలేము. ఒక వేళ మనం అలా చేస్తే, లీగల్ టీమ్ నుండి ముందుగా అనుమతి తీసుకోవాలి.
- సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఆ పైన స్థాయిలో ఉన్న ఉద్యోగులు కంపెనీల లాభం కోసం బయట డైరక్టర్ షిప్/ అడ్వైజరీ బోర్డు స్థానం చేపట్టవచ్చు. అయితే వారు నామినేషన్ మరియు రెమ్యునరేషన్ కమిటీ అనుమతి పొందాలి.
- ఏదైనా సంబంధిత పార్టీ, బంధువులు లేదా ఎవరైనా బంధువులకు సంబంధించిన పార్టీలతో ఏదైనా ఆర్థిక లేదా ఆర్థికేతర లావాదేవీలలో పాల్గోవాలంటే ముందుగా అవసరమైన అనుమతులు పొందాలి.
- రాజకీయ వ్యవహారాలలో మన ఉద్యోగ టైటిల్ లేదా కంపెనీ సంబంధం ఉపయోగించకూడదు.
- ప్రయోజనాలకు భంగం కలగనంత వరకు లేదా పనికి సంబంధించిన హామీలు దెబ్బ తిననంత వరకు మనం రాజకీయ వ్యవహారాలలో లేదా ట్రేడ్ అసోసియేషన్ లో పాల్గొనవచ్చు.
- ఏదైనా రాజకీయ పార్టీతో సంబంధం కలిగి ఉన్నప్పుడు లేదా వ్యక్తి స్థాయిలో రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నప్పుడు కంపెనీ ప్రతినిధి గా ఉన్నట్లు లేదా ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అభిప్రాయం కలిగించకూడదు.
- MLL తో వ్యాపారం చేస్తున్న లేదా పోటీ పడుతున్న ఏదైనా జాబితా చేయబడని ప్రయివేట్ లేదా స్టార్ట్ అప్ వ్యాపార సంస్థలో మదుపు చేయకూడదు లేదా హోల్డ్ చేయకూడదు. దీని వలన మన వ్యాపార ప్రయోజనాలకు భాగం కలుగవచ్చు మరియు ప్రతిష్ట దెబ్బతినవచ్చు.

### ప్రయోజనాలకు భంగం అనే విలువను పాటించటం పై కొన్ని ఉదాహరణలు

- ప్రయోజనాలకు భంగం కలిగించే లేదా కలిగించినట్లు కనిపించే పరిస్థితులను నివారించండి.
- కస్టమర్లు, పోటీదారులు మరియు సప్లయర్లతో వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు మరియు సంబంధాలు మీ మీద తప్పుడు ప్రభావం చూపిస్తుంటే గుర్తించండి.
- ఏదైనా ఘర్షణ తలెత్తితే నిర్ణయం తీసుకునే ప్రక్రియ నుండి మీరు వైదొలగండి.
- ప్రయోజనాలకు భంగం కలిగితే వాటి గురించి మీ సూపర్వైజర్ కు రిపోర్ట్ చేయండి.
- సంబంధాలు మరియు వ్యాపార ప్రయోజనాలపై సంపూర్ణ మరియు సరైన సమాచారం అందించటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

## సంభావ్య ప్రయోజనాలకు భంగం

**A**

MLL సప్లయర్, కస్టమర్, పోటీదారు లేదా కాంట్రాక్టర్ వద్ద రెండవ ఉద్యోగం చేయటం.

**B**

కుటుంబ సభ్యులు ఎవరైనా MLL పోటీదారు కోసం పని చేయటం.

**C**

MLL కస్టమర్ వద్ద గణనీయ మొత్తంలో మదుపు చేయటం, ఏ కస్టమర్ తో అయితే, మీ ఉద్యోగం లో భాగంగా మీరు పని చేస్తారు

**D**

మీ పనితనం మరియు లాభాలు పెంచుకోవటానికి MLL వనరులు ఉపయోగించే చోట రెండవ ఉద్యోగం చేయటం.

**E**

సూపర్ వైజర్ గా పని చేస్తున్న ఉద్యోగి తో రొమాంటిక్ సంబంధం కలిగి ఉండటం.

**F**

మీ MLL ఈ-మెయిల్ అడ్రెస్ ఈ విధంగా ఉపయోగించి వ్యాపారం చేయటం. రియల్ ఎస్టేట్ ఏజెంట్

**G**

ఒకే డిపార్ట్‌మెంట్‌లో ఉన్న కుటుంబ సభ్యుడికి ఉద్యోగం ఇవ్వటం,

**H**

కుటుంబం సభ్యుడి యొక్క నియామకం ప్రక్రియలో పాల్గొనటం అదీ అదే డిపార్ట్ మెంట్ లో

# అవినీతి నిరోధకం

> లంచం ఇవ్వటం మరియు అవినీతి రెండూ అధర్మమని మేము నమ్ముతున్నాము మరియు అవి మన సేవల నాణ్యత ఆధారంగా పోటీ చేసే సామర్థ్యాన్ని దెబ్బ తీస్తుంది.

## మన విధానం

నైతిక మరియు చట్టబద్ధమైన ప్రమాణాలు పాటించటం ద్వారా చివరికి విజయం సాధించవచ్చు, అదే నిజంగా నిలబడుతుంది. మేము ఎప్పుడూ లంచం లేదా లంచముగా గుర్తింపబడే దేనిని ఇవ్వము, ఇస్తామని హామీ ఇవ్వము.

లంచాలు ఇవ్వటం ద్వారా వచ్చే వ్యాపారాన్ని మేము వదులుకోవడానికి సిద్ధపడతాము. మనలో ప్రతి ఒక్కరూ వర్తించే అన్ని అంతర్జాతీయ మరియు స్థానిక లంచాల నిరోధక మరియు అవినీతి నిరోధక చట్టాలని పాటించాలి. మన తరఫున ఎవరైనా లంచం, ముడుపు లేదా సౌకర్యార్థం చెల్లింపులు ఇవ్వటం లేదా తీసుకోవటాన్ని ఉపేక్షించ కూడదు లేదా తెలిసి కానీ తెలియక కానీ అనుమతించకూడదు. ఇది చాలా ముఖ్యం.

## మన నిబద్ధత

- మేము అర్థం చేసుకున్నాము, మేము ఏదైనా వర్తించే చట్టాలని ఉల్లంఘించనప్పటికీ ఆ విధంగా చేసినట్టు కనిపించినా లేదా తప్పుడు ప్రవర్తన గురించి ఆరోపణ వలన మన ప్రతిష్ఠ దెబ్బ తిని మన వ్యాపారం నష్ట పోవచ్చు.
- మేము గొంతెత్తుతాము! నిబంధనావళి మరియు మా విధానాల ఉల్లంఘన తెలిసినా లేదా అనుమానించినా ఎథిక్స్ హెల్ప్ లైన్ లేదా లీగల్ డిపార్ట్‌మెంట్ కు రిపోర్ట్ చేయటం ద్వారా.
- కంపెనీ తరఫున, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఏదైనా రాజకీయ పార్టీకి లేదా ఏదైనా రాజకీయ ప్రయోజనాల కోసం కంపెనీ తరఫున విరాళం ఇవ్వటాన్ని మేము అనుమతించము.
- మేము అంతర్గత నియంత్రణలు అమలు చేస్తాము. దీనిలో మా లావాదేవీలు అధీకృతమైనవి అని మరియు మా ఆర్థిక ఫలితాలు ఖచ్చితంగా రిపోర్ట్ చేయటానికి వీలుగా ఉండేలా రికార్డ్ చేయబడ్డాయి అని హామీ ఇచ్చే నియమాలు కూడా ఇందులో ఉంటాయి. మా సంపదకి సరైన పరిమిత యాక్సెస్ ఉన్నదని మేము ఖచ్చితంగా చెప్పగలము.
- మేము ఎప్పుడూ ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు చెల్లింపులు అందుకోము లేదా చెల్లించము.
- మాకు అంతర్గత నియంత్రణలు మరియు కంపెనీ పాలసీ గురించి తెలుసు.

### అవినీతి నిరోధక విలువ ని పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు.

- మేము తప్పు దారిలో ఎవరినైనా ప్రభావితం చేయటానికి విలువ గల దేనిని ఇవ్వము, అంగీకరించము లేదా ప్రార్థించము
- మేము **గొంతెత్తుతాము**! మరియు MLLCOC లేదా మా విధానాలను ఉల్లంఘించే ఏ అనుమానిత ప్రవర్తననైనా రిపోర్ట్ చేస్తాము.
- ఏదైనా థర్డ్ పార్టీ తప్పుడు కార్యకలాపాలలో పాల్గొంటున్నదని ఏదైనా సూచన గుర్తిస్తే మేము తగిన చర్య చేపడతాము.
- మీకు అంతర్గత నియంత్రణ మరియు కంపెనీ పాలసీ గురించి తప్పకుండ తెలుసుకోండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# బహుమతులు ఇవ్వటం మరియు అంగీకరించటం మరియు ఇతర వ్యాపారం మర్యాదలు

ఒక సంస్థగా, ఇచ్చి పుచ్చుకునే అవసరం ఉన్న లేదా ప్రయోజనాలకు భంగం కలిగించే లేదా ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు/ఏజెన్సీలకు మా అవినీతి నిరోధక విధానం ఉల్లంఘించే ఎటువంటి బహుమతులు లేదా మర్యాదలు మేము అంగీకరించము.

## మన విధానం

MLL విధానం ప్రకారం బహుమతులు, ఆతిథ్యం, కృతజ్ఞత, వినోదం, ప్రయాణ సంబంధ ఖర్చులు, అప్పులు, నగదు, బహుమతులు లేదా ఇతర సహాయాలు అన్ని, వ్యాపార మర్యాదలు గా వర్గీకరించబడినాయి. వ్యాపార మర్యాదలు సద్భావన కల్పించటానికి మరియు వ్యాపార సంబంధాలు దృఢం చేసుకోవటానికి మా మార్గం. అయితే, అధిక దాతృత్వం కలిగిన బహుమతులు ఇచ్చేవారి లాభం కోసం చేసే నిర్ణయాలను ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో ఇచ్చినట్లు లేదా తీసుకున్న వారిలో ప్రత్యుపకారం చేయాలనే భావం కలిగించటం కోసం ఇచ్చినట్లు అనిపించవచ్చు.

## మన నిబద్ధత

- సంస్థ సహాయకులుగా, మేము లేదా మా కుటుంబ సభ్యులు ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు లేదా ఏజెన్సీలను ప్రభావితం చేయటానికి, తారుమారు చేయటానికి లేదా ప్రత్యుపకారం చేయమని ఒత్తిడి కలిగించటానికి చేసే ప్రయత్నం గా ఎటువంటి బహుమతులు లేదా వ్యాపార మర్యాదలు ఇవ్వము.
- మేము, లేదా మా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఏజెన్సీలకు లేదా సిబ్బందికి లేదా ప్రభుత్వేతర ఏజెన్సీలు లేదా సంస్థలకు బహుమతులు పంపటానికి అనుమతి లేదు. ఎందుకంటే వ్యాపార భద్రత కోసం ఇవ్వటం లేదా తీసుకోవటాన్ని కంపెనీ అంగీకరించదు.
- మేము, లేదా మా కుటుంబ సభ్యలు, నగదు లేదా నగదు లాగా పని చేసే బహుమతులు, అంటే గిఫ్ట్ కార్డులు లేదా గిఫ్ట్ సర్టిఫికెట్లు లాంటివి ఇవ్వకూడదు లేదా అంగీకరించకూడదు.
- విలాసవంతమైన వస్తువు రూపం లోని బహుమతి లేదా హాలిడే ప్యాకేజ్, లేదా ఫైవ్ స్టార్ హోటల్ లో డిన్నర్ లాగా లంచం అని భావించే అవకాశం ఉన్నవి అక్రమంగా ప్రాధాన్యత పొందటానికి లేదా వ్యాపారం పొందటానికి లేదా నిలబెట్టుకోవడానికి ఉద్దేశయించబడినవిగా భావిస్తున్నాము.
- అక్రమ వ్యాపార లాభం పొందటానికి లేదా ఆ విధంగా కనిపించే బహుమతులు MLL ప్రతిష్టకు భంగం కలిగించవచ్చు.

**బహుమతులు ఇవ్వటం మరియు ఇతర వ్యాపార మర్యాదలు ఇవ్వటం మరియు తీసుకోవటం విలువను పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు.**

- లంచం లేదా అనవసరమైన సహాయం రూపం లో ఏమి గ్రహించారో జాగ్రత్తగా చూసుకోండి ఎందుకంటే అది కంపెనీ కి నష్టం కలుగజేయవచ్చు.
- ప్రభుత్వ ఉద్యోగులతో కలిసినప్పుడు బహుమతులు లేదా ఇతర వ్యాపార మర్యాదల గురించి చర్చించటం, ఇవ్వజూపటం లేదా అంగీకరించటం నివారించండి.
- ఏవైనా గమనికలు లేదా సంఘటనలని తక్షణం రిపోర్ట్ చేయండి.
- వ్యాపార లాభం పొందటానికి ఉద్దేశించిన రాజకీయ లేదా ధార్మిక విరాళాలు ఇవ్వటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# అంతర్గత ట్రేడింగ్ నివారించటం.

గోప్యమైన సమాచారం టీమ్ లోని అందరికీ పవిత్రమైనది మరియు దానిని ఎవరితోనూ పంచుకోకూడదు లేదా వ్యక్తిగత లేదా థర్డ్ పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. అటువంటి చర్యలు మార్కెట్ సమగ్రతని మరియు మనపై మన ఇన్వెస్టర్లు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. మేము ఎప్పుడూ కంపెనీ గురించి లేదా ఎవరైనా పోటీదారు గురించి తప్పుడు, అబద్ధపు, అసంపూర్ణ, అతిశయంతో కూడిన లేదా పక్షపాత సమాచారం అందించము.

## మన విధానం

ఇన్ సైడర్ కోడ్ అని పిలువబడే సెక్యూరిటీలలో ఇన్ సైడర్ ట్రేడింగ్ నివారణ కోసం నియం నిబంధనావళి మేము పాటిస్తాము. ట్రేడ్ చేసిన షేర్ల వివరాలు మేము ప్రకటిస్తాము. క్యాలెండర్ త్రైమాసికం లో ఒకటి లేదా వరుస లావాదేవీలలో చేసిన ట్రేడ్ విలువ, దీనికి అధికం అయితే 10 లక్షలు అయితే కంప్లైయిన్స్ ఆఫీసర్ (mllcomplianceofficer@mahindra.com)కు రెండు ట్రేడింగ్ రోజులలోపు ఉద్యోగులుగా, మేము అన్ పబ్లిష్డ్ ప్రయిస్ సెన్సిటివ్ ఇన్ ఫర్మేషన్ (UPSI) కలిగి ఉన్నప్పుడు మేము కంపెనీ షేర్ల పని చేయము. అది పంచుకుంటే కంపెనీ షేర్ల ధర దెబ్బతినవచ్చు.

## మన నిబద్ధత

- మేము UPSI యొక్క గోప్యతను కాపాడతాము మరియు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమాచారం ఇవ్వటం లేదా సిఫార్సులు చేయటం నివారిస్తాము.
- మేము కంపెనీ లోపల మరియు బయట అన్ని వ్యవహారాలు నిర్వహించేటప్పుడు తెలుసుకోవాలి అనే దాని ఆధారంగా మేము జాగ్రత్తగా ఉంటాము మరియు అధికారిక అవసరాల కోసం లేదా చట్టపరమైన అవసరాల కోసం తప్ప ఏ వ్యక్తికీ UPSI సమాచారం ఇవ్వము.
- ఎవరైనా ఉద్యోగి నుండి నేరుగా UPSI అందుకున్నప్పుడు తక్షణమే హెడ్ ఆఫ్ ద డిపార్ట్ మెంట్ కు మరియు కంప్లయెన్స్ ఆఫీసర్ కి రిపోర్ట్ చేయాలి. కంపెనీ స్టాక్ కొనాలా, అమ్మాలా లేదా హోల్డ్ చేయాలా అని నిర్ణయం తీసుకునే సమయం లో సగటు ఇన్ వెస్టర్ తెలుసుకోవటానికి ఇది సార్వజనీనం కాని సమాచారం కనుక, ఈ సమాచారం వలన స్టాక్ ధరలు దెబ్బతినవచ్చు. మెటీరియల్, సార్వజనీనం కానీ సమాచారం అంటే:
    - కాంట్రాక్ట్ లు మరియు ధరలు
    - వ్యూహాత్మక లేదా మార్కెటింగ్ పథకాలు
    - భారీ మేనేజ్‌మెంట్ మార్పులు
    - విలీనం మరియు ఆస్థి చేర్పులు
    - ఆర్థిక డేటా
    - చట్టపరమైన చర్యలు
    - ఒక కస్టమర్ లేదా సప్లయర్ గురించి సార్వజనీనం కానీ సమాచారం
- ఎవరైనా అతని లేదా ఆమె మార్కెట్ హోల్డింగ్స్ గురించి నిర్ణయం తీసుకునేటప్పుడు ఎటువంటి ప్రభావం ఉండదు అని మనం నమ్మినప్పటికీ మెటీరియల్ సమాచారం గోప్యంగా ఉంచాలి.
- కంపెనీ లోపల లేదా చుట్టూ ఎర్నింగ్స్ రిలీజెస్ లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటే కొందరు ఉద్యోగుల మీద ట్రేడింగ్ పరిమితులు విధించవచ్చు. ట్రేడింగ్ విండో ముగింపుకు సంబంధించి నోటీసులను ఉద్యోగులు తప్పక పాటించాలి. ఇది నియమిత కాలానికి మూసివేయబడి ఉంటుంది,
- -నియమిత వ్యక్తులు అందరూ మరియు వారి దగ్గరి బంధువులు MLL ఈక్విటీ షేర్లు ట్రేడ్ చేయలేరు. ట్రేడింగ్ విండో మూసివేతలో ఉన్నప్పుడు ట్రేడింగ్ చేయలేరు.

## ఇన్ సైడర్ ట్రేడింగ్ నివారించటం విలువను పాటించటానికి ఉదాహరణ

- ఇన్ సైడర్ ట్రేడింగ్ నివారణకు నియమ నిబంధనావళికి సంబంధించిన అన్ని మార్గదర్శకాలు పాటించాలి.
- UPSI గురించి గోప్యత పాటించాలి మరియు సమాచారం ఇవ్వటం లేదా సిఫార్సులు చేయటం నివారించాలి.
- సార్వజనీనం కానీ సమాచారం గోప్యంగా ఉంచాలి, తమ కుటుంబం మరియు స్నేహితుల నుండి కూడా.
- సార్వజనీన ప్రదేశాలలో లేదా సామజిక మాధ్యమాలలో గోప్య సమాచారం గురించి చర్చించ కూడదు.
- ట్రేడింగ్ విండో మూసివేతకు సంబంధించిన నోటీసులను తప్పకుండా పాటించాలి.
- ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమాచారం ఇవ్వటం లేదా సిఫార్సులు చేయటం నివారించండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# న్యాయమైన మరియు నిజాయితీ గల డీలింగ్స్

మా వ్యాపార సంబంధాలు, వ్యవహారాలు మరియు లావాదేవీలు నిజాయితీ మరియు పారదర్శకతతో నిర్వహిస్తామని మేము హామీ ఇస్తున్నాము. సప్లయర్లు, కస్టమర్లు మరియు ఇతర వ్యాపార భాగస్వాముల పట్ల వ్యవహరించేటప్పుడు న్యాయం మరియు సమత యొక్క అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తాము మరియు వారి వనరులను జాగ్రత్తగా సమగ్రతతో చూసుకుంటాము.

## మన విధానం

ఒక కంపెనీ నిజమైన ప్రగతి యొక్క చిహ్నం అది తన సమగ్రతని కాపాడుకుంటూ మైలు రాళ్ళని సాధించటమే. మేము మా సప్లయర్లు, కస్టమర్లు మరియు వ్యాపార భాగస్వాములతో న్యాయం మరియు నిష్పక్షపాత నిజాల ఆధారంగా వ్యవహరిస్తాము. మేము ఎప్పుడూ అన్యాయమైన, పరిమిత లేదా మోసపూరిత వ్యాపార వ్యవహారాలు, మా పోటీదారుల సేవల గురించి అబద్ధపు లేదా తప్పుడు క్లెయిమ్స్ లేదా ఎవరిని మోసం చేసే ఎటువంటి కార్యకలాపాలు చేయము.

## మన నిబద్ధత

- మేము మా రోజూ వారీ వ్యాపార నిర్ణయాలలో మా ముఖ్య విలువలు పాటిస్తాము మరియు మా MLLCOC తో సరిపోలే లాగా మా వ్యాపార భాగస్వాములు కూడా వ్యవరించాలి అని ఆశిస్తున్నాము.
- రిస్క్ ఆధారిత డ్యూ డిలీజెన్స్ నిర్వహించటం ద్వారా మా ప్రతినిధులుగా వ్యవహరించే వ్యాపార భాగస్వాములను పరిక్షిస్తాము.
- మా వ్యాపార వ్యూహం ప్రకారం మేము సప్లయర్లు, కాంట్రాక్టర్లు, జాయిట్ వెంచర్ – భాగస్వాములు మరియు ఇతర వ్యాపారాలతో భాగస్వాములు అవుతాము కనుక అత్యుత్తమ నీతి ప్రమాణాలు అనుసరించి పాటించే వారిని మాత్రమే భాగస్వాములుగా చేసుకుంటాము.
- సంక్లిష్టమైన వ్యాపార లావాదేవీలు చేసేటప్పుడు మనము మోసం, లంచం, పన్ను ఎగవేత, అక్రమ నార్కోటిక్స్, ఉగ్రవాదం లేదా ఆయుధ సరఫరా వంటి ఎటువంటి క్రిమినల్ చర్యలలో భాగం పంచుకోకూడదు. అదే విధంగా ఏదైనా క్రిమినల్ చర్య ప్రొసీడింగ్స్ లో భాగమయే ఏ చెల్లింపును తీసుకోవటం నివారిస్తాము.
- మనీ లాండరింగ్ నిరోధక చట్టాలు పాటిస్తాము మరియు చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే గౌరవప్రదమైన కస్టమర్లతో వ్యాపారం సంబంధాలు ఉంచుకుంటాము.

### నీతి మరియు నిజాయితీ డీలింగ్స్ విలువ పాటించటానికి కొన్ని ఉదాహరణలు

- మన వ్యాపార భాగస్వాములు చట్టబద్ధమైన ట్రేడ్ చేస్తున్నారని నిర్ధారించుకోండి.
- చట్టం అనుసరించటం మరియు సమగ్రత పట్ల మా నిబద్ధతను పంచుకునే భాగస్వాములతో మాత్రమే మేము వ్యాపారం నిర్వహిస్తాము.
- అన్యాయ వ్యాపార లాభాలు పొందడం కోసం మోసం లేదా తప్పుడు ప్రాతినిధ్యం ఉపయోగించడాన్ని నిరాకరిస్తున్నాము.
- మనం అందుకు బాధ్యులుగా చేయబడం అని తెలిసినప్పటికీ సరైన పని చేయండి.
- మనీ లాండరింగ్, పన్ను ఎగవేత లేదా ఇతర అక్రమ కార్యకలాపాల సంకేతాల పట్ల అప్రమత్తంగా ఉండండి.
- వ్యాపార భాగస్వామి అతి తక్కువ, అస్పష్టమైన లేదా ఊహ జనితమైన సమాచారం ఇవ్వలేదని నిర్ధారించుకోండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# అవిశ్వాసం మరియు పోటీతత్వం

మా కంపెనీ మరియు మాతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన పోటీ లో విశ్వాసం ఉన్న వారు. వర్తించే అన్ని చట్టాలు మరియు నిబంధనలకనుగుణంగా నీటి మరియు నిజాయితీ అయిన మార్గం లో మరియు మా సేవలు మరియు సామర్థ్యం ఆధారంగా కస్టమర్లను సంపాదించి నిలబెట్టుకోవడం మా విధానం.

## మన విధానం

మేము న్యాయమైన పోటీ సిద్ధాంతాలు పాటిస్తాము మరియు అనవసరంగా ట్రేడ్ నిరోధించే, పోటీకి హాని కలిగించే లేదా ఒకరి ఆధిపత్య స్థానాన్ని భంగపరిచే కార్యకలాపాలను నిషేధించే వర్తించే అన్ని విశ్వస నిరోధక మరియు పోటీ చట్టాలను పాటిస్తాము. మేము ఎప్పుడూ పోటీదారులతో సున్నితమైన సమాచారం పంచుకోము. ఇందులో కస్టమర్ ప్రైసింగ్, సేల్స్ నియమాలు, బిడ్స్ లేదా ప్రొడక్షన్ షెడ్యూల్ ఉన్నాయి. మేము కస్టమర్లు పోటీ వలన పొందే లాభాలు పొందకుండా చేసే ఒప్పందాలు సప్లయర్లు, కస్టమర్లు లేదా పోటీదారులతో చేసుకోము.

## మన నిబద్ధత

- మేము అమ్మకం నియమాలు, సప్లయర్లు లేదా కస్టమర్లకు బిడ్స్ లేదా టెండర్ లు విషయం లో పోటీదారులు లేదా సంభావ్య పోటీదారులతో ఒప్పందం చేసుకోము. ఇందులో ధరలు, డిస్కౌంట్ లు, రిబేట్ లు, పరిమాణం లేదా క్రెడిట్ నియమాలు, ప్రొడక్షన్ అవుట్ పుట్ లేదా ట్రేడ్ ప్రభావితం చేసే లేదా పోటీకి హాని కలిగించే ఇంకేదైనా కలిగి ఉంటుంది.
- పోటీదారులు లేదా సంభావ్య పోటీదారులతో సంభాషణ లో, పూర్తిగా సున్నితమైన సమాచారం ప్రస్తావన ఉంటే, ఆ సంభాషణలో భాగం పంచుకోకూడదు. మనము MLL ;లాంటి తరహా మార్కెట్లలో చురుకుగా ఉన్న పోటీదారులు, కస్టమర్లు, డిస్ట్రిబ్యూటర్లు లేదా సప్లయర్లతో అటువంటి సమాచారం పంచుకోకుండా నియంత్రణలో ఉండాలి.
- మేము తమ రీసేల్ ధరలు లేదా మార్జిన్ లు నిర్ణయించుకోవడానికి స్వేచ్ఛను నియంత్రించటానికి మరియు ఇంటర్ నెట్ వంటి కొన్ని మార్గాల ద్వారా తమ అమ్మకపు సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి మేము అంగీకరించాము లేదా సప్లయర్లు, డిస్ట్రిబ్యూటర్లు లేదా కస్టమర్లతో ఒప్పందం చేసుకోము.
- మనము పోటీదారులు లేదా సంభావ్య పోటీదారులతో, థర్డ్ పార్టీ ద్వారానైనా సరే, సున్నితమైన సమాచారం పంచుకోవటం లేదా అందుకు ఒప్పందం చేసుకునే ముందు న్యాయ సలహా పొందాల్సి ఉంటుంది.
- మనం మన అన్ని అడ్వార్టైజింగ్ మరియు మార్కెటింగ్ ప్రచారాలలో కంపెనీ, దాని ఉత్పత్తులు మరియు సేవల గురించి కేవలం సంపూర్ణ, నిజమైన, ఉన్నట్లు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వాలి.
- మార్కెట్ లో అగ్రగామి స్థానాన్ని దూషించటంగా నిర్ణయించబడగల ప్రవర్తన నుండి దూరంగా ఉండాలి.

### న్యాయ మరియు నిజాయితీ డీలింగ్స్ విలువను పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- ఒకే విధమైన కస్టమర్ల మధ్య వివక్ష నివారించండి
- పోటీ మీద ప్రభావం చూపే అధిక లేదా దోపిడీ ధరలను నివారించండి
- ఉత్పత్తులు లేదా సేవలని కట్ట కట్టడం నివారించండి
- కంపెనీ యొక్క పోటీపరమైన సున్నితమైన డేటా కలిగిన సమాచారం మీ పోటీదారులతో పంచుకోవటం నివారించండి.
- ఎవరైనా పోటీదారు పోటీదారుతో సంభాషించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. సాధారణ మాటలు కూడా విశ్వస రాహిత్యం ఆరోపణలకు దారి తీస్తాయని గుర్తించండి.
- పోటీదారులతో అనవసర కంటాక్ట్ నివారించండి.
- మీకు అసౌకర్యం కలిగించే ఏదైనా కార్యకలాపాలు లేదా ఏదైనా ప్రవర్తన పై సలహా అడగండి లేదా రిపోర్ట్ చేయండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# పోటీపరంగా సున్నితమైన సమాచారం

మేము మా పోటీదారుల మేధో సంపత్తి మరియు సున్నితమైన సమాచారానికి అదే గౌరవం ఇస్తాము. మా కంపెనీ పోటీదారు సమాచారం సేకరించటానికి ఎప్పుడూ అన్యాయమైన లేదా అక్రమమైన మార్గాలు ఎంచుకోము

## మన విధానం

చాలా పోటీ ఉన్న పరిశ్రమలో అగ్రగామిగా మా పోటీదారులు లేదా మా పోటీ సేవల సమాచారం సేకరించటానికి లేదా లోపలి విషయాలపై దృష్టి పెట్టటానికి ఎప్పుడూ అన్యాయమైన దారులు ఎంచుకోకుండా ఆదర్శంగా నిలిచాము.

## మన నిబద్ధత

- మనకు కంపెనీ వెబ్ సైట్ లు, న్యాయపరమైన ఫైలింగ్ లు లేదా ప్రకటనలు, వంటి కొన్ని మార్గాల ద్వారా,ఇతర కంపెనీల సమాచారం పొందవచ్చు.
- మేము సమాచారం దొంగిలించము, థర్డ్ పార్టీలు అన్యాయ లేదా అక్రమ మార్గాల ద్వారా మా నుండి సమాచారం పొందటానికి అనుమతించము, ట్రేడ్ సమాచారం తప్పుగా ఉపయోగించము లేదా అబద్ధపు మార్గాల ద్వారా లోపలి సమాచారం సేకరించము.
- మేము పోటీదారు నుండి నేరుగా పోటీ సమాచారం పొందాము లేదా ఉపయోగించము లేదా ,మాకు తెలిసిన సమాచారం పంచము లేదా తప్పుడు మార్గం లో పొందారని లేదా పంచుకోబడిందని అనుమానించము.
- మేము సంబంధిత సమాచారం సార్వజనీన వెబ్ సైట్ లు మరియు సామజిక మాధ్యమాలు, ప్రభుత్వ ఏజెన్సీలు, పబ్లిక్ ఫైలింగ్ లు, వార్తా పత్రికలూ, వార్తా లెటర్లు, మ్యాగజైన్ లు మరియు థర్డ్ పార్టీ మార్కెట్ పరిశోధనల ద్వారా పొందుతాము.
- ఈ సమాచారం వ్యాపార పథకాలు, ధరల సమాచారం లేదా కంపెనీ కలిగి ఉండటానికి అధికారం లేని ప్రాసెస్ డాక్యుమెంట్ లు, లేదా గోప్యత ఒప్పందం కింద నిర్వహించబడే మెటీరియల్స్ నుండి ఈ సమాచారం సేకరించటానికి మాకు అనుమతి లేదు.
- పోటీదారులు మరియు బాహ్య స్టేక్ హోల్డర్ల గోప్యమైన వ్యాపార సమాచారం లేదా మేధో సంపత్తిని కాపాడటం మా బాధ్యత.

### పోటీపరమైన సున్నితమైన సమాచారం విలువని పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- మం పోటీదారుల సేవల గురించి గోపనీయ సమాచారం సేకరించటానికి అన్యాయ మార్గాలు నివారించాలి.
- అన్యాయమైన మరియు అక్రమ్ మార్గాల ద్వారా థర్డ్ పార్టీలు మన కోసం సమాచారం సేకరించటానికి అనుమతి ఇవ్వకపోవటం \
- గోప్యత ఒప్పందం ద్వారా నిర్వహించబడే మెటీరియల్స్ కు అనధికార యాక్సెస్ లేదా అందించటం నివారించండి.
- చెల్లుబాటు అయ్యే మూలాల నుండి పోటీదారుల గురించి సమాచారం సేకరణ

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# కంపెనీ ఆస్తులని కాపాడటం

కంపెనీ భౌతిక, ఎలక్ట్రానిక్, మరియు సమాచార ఆస్తులను కాపాడటం మన బాధ్యత ఎందుకంటే అవి మన వ్యాపార విజయ పునాదులని దృఢపరుస్తున్నాయి

## మన విధానం

మేము కంపెనీ ఆస్తులను కాపాడుతాము మరియు దొంగతనం, వృథా, ధ్వంసం మరియు దుర్వినియోగం నుండి వాటిని రక్షిస్తాము. ఈ ఆస్తులలో వ్యాపార నిర్వహణ కోసం కంపెనీ ఉపయోగించే ప్రతి ఒక్కటి కలిగి ఉంటాయి. అంటే మెషినరీ, స్క్రాప్ మెటీరియల్, డబ్బు, యాక్సెస్ కార్డులు, కంప్యూటర్ హార్డ్ వేర్ మరియు సాఫ్ట్ వేర్ మరియు కంప్యూటర్ నెట్ వర్క్ లు కలిగి ఉంటాయి. సమాచారం కూడా కాపాడవలసిన కీలకమైన ఆస్తి. దీనిలో వ్యక్తిగత డేటా, గోప్యంగా ఉంచాల్సిన వ్యాపార సమాచారం, వ్యాపార రహస్యాలు, వ్యాపార ప్రాసెస్ లు, మరియు మేధో సంపత్తి కలిగి ఉంటాయి. మా పని గంటలు కూడా కంపెనీ ఆస్తిగా పరిగణించబడుతుంది.

## మన నిబద్ధత

- కంపెనీ ఆస్తులను కాపాడతాము.
- మేము ఆర్థిక బాధ్యత తీసుకోవటానికి కట్టుబడి ఉన్నాము,.
- మేము కంపెనీ వ్యాపార లక్ష్యాలను సాధించటానికి అంకితమవుతూ మా సమయాన్ని ఉత్తమ రీతిలో వినియోగిస్తాము.
- మేము అప్రమత్తంగా పరిశీలిస్తూ కంపెనీ ఆస్తులు ఏవైనా కనిపించకుండా పోయినా, దెబ్బతిన్నా, అసురక్షితంగా ఉన్నా లేదా మరమ్మతు అవసరం ఉన్నా రిపోర్ట్ చేస్తాము.
- కంపెనీ సమాచారం, ప్రత్యేకించి వ్యక్తిగత సమాచారం పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే ఎథిక్స్ హెల్ప్ లైన్ కు రిపోర్ట్ చేయటం మా బాధ్యతగా భావిస్తాము.
- మేము కంపెనీ ఆస్తులను మా వ్యక్తిగత లాభం కోసం కాకుండా కంపెనీ మరియు దాని షేర్ హోల్డర్ల లాభం కోసం ఉపయోగిస్తాము.

### కంపెనీ ఆస్తులను కాపాడటం అనే విలువను పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- కంపెనీ ఆస్తులని ఇచ్చివేయటం, అప్పు తీసుకోవటం, లేదా గణనీయంగా వ్యక్తిగతంగా ఉపయోగించుకునే ముందు అనుమతి పొందాలి.
- దుర్వినియోగం చేసిన, పోయిన లేదా దొంగిలించబడిన ల్యాప్ టాప్ లు లేదా ఇతర కంపెనీ ఆస్తుల గురించి ఆలస్యం చేయకుండా IT కి రిపోర్ట్ చేయాలి
- కంపెనీ ఆస్తులని వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా అక్రమ పనుల కోసం ఉపయోగించవద్దు.
- కంపెనీ ఇతర వ్యాపార పనుల కోసం కంపెనీ ఈ-మెయిల్ లేదా ఇతర విధములైన ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థని ఉపయోగించ కూడదు
- అన్ని సమయాలలో జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండటం ద్వారా కంపెనీ ఆస్తులని పోవటం, వృథా కావటం, నాశనం కావటం లేదా దొంగిలించబడటం నుండి నివారించాలి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ ("స్పీక్ అప్") లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# ఖచ్చితమైన రికార్డ్ లు, రిపోర్ట్ చేయటం మరియు అకౌంట్ లు చూపటం.

మేము రికార్డులు వివరంగా మరియు పారదర్శకంగా అన్ని లావాదేవీలు మరియు కార్యకలాపాలు సరిగ్గా ఉండేలా నిర్వహిస్తాము. అకౌంట్ లు మరియు ఆర్థిక రికార్డులు నిర్వహించటంలో ఖచ్చితత్వం మరియు సంపూర్ణత్వం యొక్క అత్యధిక ప్రమాణాలు పాటిస్తామని నిర్ధారిస్తున్నాము.

## మన విధానం

అన్ని ఆర్థిక మరియు ఆర్థికేతర లావాదేవీలు మరియు సమాచారం నిజాయితీగా, ఖచ్చితంగా మరియు నిష్పక్షపాతంగా మా స్టేక్ హోల్డర్ల పరిశీలం కోసం రికార్డ్ చేసి నివేదిస్తాము. రికార్డ్ చేయటం, సమాచారం ఖచ్చితంగా మరియు నిజాయితీగా నిర్వహించటం మరియు షేర్ చేయటం చట్టపరమైన బాధ్యతలు పాటించటంలో మరియు మంచి వ్యాపార నిర్ణయాలు తీసుకోవటానికి మన సమాచారం మీద ఆధారపడే వారిని రక్షించటానికి చాలా ముఖ్యమైనది. మా ఆర్థిక రికార్డులు మరియు అకౌంట్ లు రికార్డ్ చేయటంలో మేము వర్తించే చట్టాలు, చట్టపరమైన అవసరాలు మరియు కఠినమైన ప్రమాణాలు పాటిస్తాము.

## మన నిబద్ధత

- పరికరాల మెయిన్ టెనెన్స్ రికార్డులు మరియు కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్ లతో సహా మేము తయారు చేసే అన్ని రికార్డులకు మాదే బాధ్యత.
- ముర్కు ధరలు, అమ్మకాలు, ఖర్చులు, టెస్ట్ డేటా, నాణ్యత నియంత్రణ, చట్టపరమైన డేటా మరియు మా వ్యాపారం గురించి ఇతర సమాచారం తో సహా మొత్తం వ్యాపార సమాచారం ఖచ్చితంగా, పూర్తిగా మరియు సమయానికి రిపోర్ట్ చేస్తాము.
- మేము సార్వజనీన సమాచారాలు మరియు ప్రభుత్వ ఫైలింగ్ లలో చేసే ప్రకటనలు సమగ్రంగా, సరైన సమయానికి, ఖచ్చితంగా మరియు అర్థం అయేలా ఉంటాయని నిర్ధారిస్తున్నాము.
- మేము సార్వజనీన సమాచారాలు మరియు ప్రభుత్వ ఫైలింగ్ లలో చేసే ప్రకటనలు సమగ్రంగా, సరైన సమయానికి, ఖచ్చితంగా మరియు అర్థం అయేలా ఉంటాయని నిర్ధారిస్తున్నాము.

### ఖచ్చితమైన రికార్డ్ లు, రిపోర్ట్ చేయటం మరియు అకౌంట్ లు చూపటం విలువను పాటించటానికి కొన్ని ఉదాహరణలు

- అన్ని ఆర్థిక మరియు ఆర్థికేతర లావాదేవీలు నిర్వహించటం లో ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి చర్యలు చేపట్టటం
- అన్ని ఖర్చులు ధ్రువపరచండి మరియు చెల్లుబాటు అయ్యే వ్యాపార ఖర్చులు సబ్మిట్ చేయండి.
- పుస్తకాలూ, రికార్డ్ లు లేదా ఆర్థిక రిపోర్టుల విషయం లో ఏవైనా మోసం లేదా అవకతవకలు జరిగినట్లు అనుమానం ఉంటే తక్షణం రిపోర్ట్ చేయండి.
- కృత్రిమంగా ఏదైనా డేటా పెంచటం లేదా కంపెనీ రికార్డులను తప్పు విధంగా మార్చటాన్ని తిరస్కరించటం
- అంతర్గత మరియు బాహ్య ఆడిటర్లతో సహకరించటం.
- అందించిన సమాచారం సరైనది, ఖచ్చితమైనది మరియు సంపూర్ణమైనదని నిర్ధారించటం.
- కంప్లేయన్స్ కు అనుగుణంగా రికార్డులు జాగ్రత్తగా నిర్వహించటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం

మా మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం మా ఆపరేషన్స్ కి అతి ముఖ్యమైన అంశం. మరియు అది మమ్మల్ని పరిశ్రమలో ఇతరుల కంటే భిన్నంగా నిలబెడుతుంది. కంపెనీ ఉద్యోగులుగా మనము దానిని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

## మన విధానం

కంపెనీ అత్యంత విలువైన సంపత్తిలో కొన్ని, మా మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం. అనుమతి లేకుండా మనం ఏ సమాచారం ఉపయోగించకూడదు, బయట వ్యక్తులతో లేదా ఈ వివరాలు తెలుసుకోవటానికి ఈ అనుమతి లేని కంపెనీ లోని ఇతర వ్యక్తులతో కానీ పంచుకోకూడదు. మా ఉద్యోగులు మరియు వ్యాపార భాగస్వాములు కూడు మా యాజమాన్య. గోప్యమైన, సున్నితమైన సమాచారం, ధర పధకాలు, సంభావ్య మదుపు గురించిన సమాచారం మరియు నియంత్రించిన లేదా అధికంగా నియంత్రించినదని కంపెనీ నిర్ధారించిన ఏదైనా డేటా కాపాడాలి.

## మన నిబద్ధత

- వ్యాపార రహస్యాలతో సహా మా మేధో సంపత్తి మరియు ఇతర గోప్యమైన సమాచారం కాపాడే బాధ్యత మనందరికీ ఇవ్వబడింది
- మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం కాపాడే బాధ్యత పని ప్రదేశం బయట మరియు పని గంటల తరువాత కూడా ఉంటుంది. మరియు అది మా వద్ద ఉద్యోగం మానేసిన తరువాత కూడా కొనసాగాలి.
- సరైన అనుమతి లేకుండా ఇతరుల మేధో సంపత్తి ఉపయోగిస్తే గణనీయమైన జరిమానాలు, క్రిమినల్ పెనాల్టీలు, సివిల్ దావాలు మరియు నష్టాలు సంభవించవచ్చు -- మా కంపెనీ మరియు వ్యక్తిగత ఉల్లంఘన చేసేవారికి
- మనని ఎవరైనా సంప్రదించి ,మన వ్యాపారం గురించి ఎవరైనా ప్రెస్ సభ్యుడు, ఇన్వెస్టర్ లు, మార్కెట్ విశ్లేషకులు లేదా ఎవరైనా ఇతర బయట పార్టీలతో చర్చించమని అడిగితే అలా చేయకూడదు మరియు వారిని సంబంధిత అధికార ప్రతినిధికి రిఫర్ చేయండి.
- మా ఉద్యోగులు మరియు వ్యాపార భాగస్వాములు కూడు మా యాజమాన్య. గోప్యమైన, సున్నితమైన సమాచారం, ధర పధకాలు, సంభావ్య మదుపు గురించిన సమాచారం మరియు నియంత్రించిన లేదా అధికంగా నియంత్రించినదని కంపెనీ నిర్ధారించిన ఏదైనా డేటా కాపాడాలి.

### మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం విలువను పాటించటం పై కొన్ని ఉదాహరణలు

- అన్ని సమయాలలో బయటి వర్గాల నుండి గోప్యమైన సమాచారం కాపాడండి
- ఇతరుల మేధో సంపత్తి కాపాడతామని నిర్ధారించండి. ఇందులో సాఫ్ట్ వేర్ కూడా కలిగి ఉంటుంది.
- మనకి సరైన లైసెన్స్ ఉన్న ఆమోదిత సాఫ్ట్ వేర్ వాడుతున్నామని నిర్ధారించండి.
- MLL యొక్క మేధో సంపత్తి మరియు గోప్యమైన సమాచారం గురించి అప్రమత్తంగా ఉండండి.
- పాటించక పోవటం వలన కంపెనీకి ఎటువంటి చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా కాపాడండి.

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# 5. చురుకుగా

## తెరచాప సర్దుబాటు చేయటం గాలికి అనుగుణంగా

గ్రహణ శక్తి విధేయతకు కీలకం మీ కస్టమర్ లు తమ అభిప్రాయాలు విన్నారని భావిస్తే మరియు వారు ఆశిస్తున్నది మీ వస్తువులో పొందుపరచటం జరిగితే, మీరు వారిని గెలుచుకున్నట్లే. మీ స్టేక్ హోల్డర్లు మీ సేవలతో సంతృప్తి చెందారు అని నిర్ధారించడానికి కావలసిన మార్పులు చేయటంలో మొదటి అడుగు తీసుకోవటం ఒక్కటే మార్గం.



# చురుకుగా మొదటి అడుగు వేయటం

> కస్టమరులు చెప్పిన మరియు చెప్పని అవసరాలు జాగ్రత్తగా గమనించటం ద్వారా మనం కస్టమర్ అవసరాలు తెలుసుకోవచ్చు. మేము పోటీలో ముందున్నాము ఎందుకంటే మేము అప్పటికే అయిపోయిన పనులకు స్పందించటానికి బదులు నిరంతరం పని జరిగేలా చూస్తాము.
> .

## మన విధానం

మా స్టేక్ హోల్డర్ల స్పెక్ట్రమ్ యొక్క అవసరాలను గ్రహిస్తాము. MLL లో మేము నిరంతరం శక్తినంతా ఉపయోగించి రాబోయే సవాళ్ళ గురించి ఆలోచిస్తాము. మా విధానం యొక్క లాభాలు మరియు నష్టాల గురించి మదింపు వేయటం ద్వారా ఎల్లప్పుడూ ముందుస్తు చర్య చేపట్టటం మరియు కావలసిన ఫలితం రాబట్టటానికి మా చర్యలు నిర్ణయాత్మకమైనవని నిర్ధారించుకోవటం మా లక్ష్యం.

## మన నిబద్ధత

- కస్టమర్ కు ఇబ్బందికర అంశాలను గుర్తించటం మరియు దాని చివరి వరకు పరిశీలించటం, అలాగే ఉత్పాదకత లో లోపాలు తెలుసుకోవటం మా బాధ్యత దీనిని మేము వివిధ సంభావ్య కారణాల పై చర్చించటం మరియు మా భావాలు, అభిప్రాయాలూ సరిగ్గా చెప్పటం ద్వారా చూస్తాము.
- అవసరాలు, సంభావ్య సమస్యలు మరియు ఫలితాలను సరిగ్గా అంచనా వేయటానికి మేము భవిష్యత్ కార్యకలాపాలు, ప్రాజెక్ట్ లు మరియు ఈవెంట్ లతో ముందుంటాము. పరిష్కారం కోసం మొదటి కొస్తే, మేము ఉత్తమ పరిష్కారాలు చక్కగా అమలు జరుగుతాయని మేము నిర్ధారిస్తాము.
- మా ముందు జాగ్రత్త విధానం సంభావ్య వైఫల్యాల నుండి మమ్మల్ని కాపాడుతుంది మరియు అటువంటి ప్రమాదాలు నివారించటానికి, బదిలీ చేయటానికి లేదా తగ్గించటానికి ముందుస్తుగా సవరణ చర్యలు చేపట్టటానికి సహాయం చేస్తుంది. మేము లక్షణాలకు పరిష్కారం వెతకటం కాకుండా సమస్య మూల కారణాలు తెలుసుకోవటానికి ప్రాధాన్యత ఇస్తాము.

### చురుకుగా మొదటి అడుగు వేయటం విలువ పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- కస్టమర్ అవసరాలు ముందే గుర్తించటం మరియు అడగక ముందే వాటి పై పని చేస్తాము.
- విషయాలకి స్పందించటానికి బదులు అవి ముందుగా జరిగేలా చూస్తాము.
- ఇబ్బందులని గుర్తించటం మరియు సంభావ్యతలను గుర్తించటం.
- ఒక సమస్య పెద్ద సవాలుగా మారక ముందే దానిని పరిష్కరించటానికి నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవటం.
- కస్టమర్ చెప్పిన మరియు చెప్పని అవసరాల మీద దృష్టి పెట్టటం.
- నాణ్యమైన పరికరాలు మరియు చిట్కాలు ఉపయోగించటం ద్వారా ముందు చొరవతో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# 6. వినూత్నంగా ఆవిష్కరణ అలలు సృష్టించటం నిశ్చల నీటిలో

విషయాలను భిన్నంగా చేయటం వలన నిరంతరం ఉత్తమ ఫలితాలను ఇవ్వాలనే కోరిక కలుగుతుంది. సాధించటానికి కొత్త మార్గాలు వెతకటం కోసం జ్ఞానము మరియు కోరికను కలిగి ఉన్న టీమ్ తయారుచేయటాన్ని మేము నమ్ముతాము.



# పనిలో @ వినూత్నంగా ఆవిష్కరణ



లాభదాయకత మరియు సంఘాల మీద ప్రభావం పెంచే తెలివైన మరియు నిరంతరం సృష్టించబడే పరిష్కారాలను ఎల్లప్పుడూ అందించటం మా ఆవిష్కరణ అద్భుత పనితనం చూపటానికి ప్రపంచ శ్రేణి పరిష్కారాలు అందించటం ద్వారా సంస్థల లోని క్లిష్టతను సరళంగా చేయటాన్ని మేము ప్రోత్సహిస్తాము

## మన విధానం

మేము సమస్య పరిష్కారం విధానాన్ని ప్రోత్సహిస్తున్నాము. చర్యలు తీసుకోవటానికి అవకాశాలు గుర్తించటం మరియు మా కస్టమర్ల ఉత్పాదకతను పెంచటానికి సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా మా ఆవిష్కరణలు ఏర్పడతాయి

సరళత మరియు ఆచరణాత్మకత మా విధానానికి కేంద్రాలు, ప్రత్యక్షంగా భిన్నత్వం చూపించాలనే మా కోరికకు ఇవే మూలాలు. ఆపరేషన్స్ ఖర్చు తగ్గిస్తూ అధిక పనితనం మరియు ఉత్పాదకత సృష్టించడానికి మేము సరికొత్త దారులు ప్రారంభిస్తున్నాము

## మన నిబద్ధత

- మేము సమస్యలను నిర్మూలించడానికి నిరంతరం ప్రయత్నించి విభిన్న పరిష్కారాలు రూపొందించి కస్టమర్ లాభం కోసం వినియోగించటానికి ముందు మోడల్స్ పరిక్షిస్తాము, లేకపోతే ఇవి ఉత్పాదకతపై ప్రభావం చూపి ఖర్చు ఆదా ని దెబ్బతీస్తాయి.
- మేము ఐడియాలను రూపొందించి, సంభావ్యతలను పరిశీలిస్తాము. ఆ ఐడియాలు విలువను జోడిస్తాయా లేదా అని పైలట్ ప్రాజెక్టుల ద్వారా లేదా కాన్సెప్ట్ రుజువు ద్వారా పరీక్షించి ప్రాధమిక మూల్యాంకనం చేస్తాము.
- మేము మా ఆవిష్కరణల సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేస్తాము మరియు సమాన స్థాయి నియామకాల ద్వారా సాధారణ వ్యాపార కార్యకలాపాలతో వాటిని జోడించి వివేకంతో ఉత్పత్తికి పంపుతాము .
- మేము విధానానికి కట్టుబడి ఉన్నారా లేదా అని పర్యవేక్షిస్తాము మరియు పనితనం పెంచే మెరుగైన టెక్నిక్ లు మరియు మెథడాలజీలు, ఆధునిక అనలిటిక్స్ మరియు పరికరాలు ఉపయోగించి అధిక స్థాయిలో ఉత్పాదకత ఉండేలా నిర్ధారిస్తాము.
- మేము నిస్సంకోచ మరియు నిజాయితీ తో కూడిన సంభాషణలని ప్రోత్సహిస్తాము. అలాగే గెలుపునిచ్చే ఆలోచనలు నిర్ధారించడం కోసం ఏవైనా సమస్యలని తక్షణ పరిష్కారం చేయటాన్ని కూడా ప్రోత్సహిస్తాము.

### పని @ వద్ద వినూత్న ఆవిష్కరణ విలువని పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- ఉత్తమ పనితనం కోసం వినూత్న మరియు ప్రపంచ స్థాయి పరిష్కారాలు అందించటం
- వ్యాపారం మరియు సంఘ ప్రభావం కలిగించే తెలివైన పరిష్కారాలు చూపించటం
- కష్టమైన విషయాలు ఇతరులకు తేలికగా చేయటం.
- అధిక స్థాయి ఉత్పాదకత మరియు ఖర్చు ఆదా సాధించటానికి పద్ధతులు పాటించటాన్ని నిర్ధారించటం
- వినూత్న ఆవిష్కరణలకు దారి తీసే ఐడియాలను సృష్టించి పరీక్షించి అభివృద్ధి చేయటం
- ప్రాజెక్ట్ లను గుర్తించి అమలు చేయటం ద్వారా వినూత్న ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్) లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# 7. చురుకుతనం

## మెరుగుపడటం విశ్వాసంతో

మేము మేము మార్కెట్ మరియు టెక్నాలజీని అమలు చేస్తామని మరియు పనితనం మీద పూర్తి శ్రద్ధతో ఉంటామని నిర్ధారించేందుకు వేగవంతమైన మరియు తెలివైన నిర్ణయాలు తీసుకుంటాము.



# చురుకుతనం

కొత్త తరం కంపెనీగా, మేము మారుతున్న ప్రపంచం అవసరాలను తొందరగా అర్థం చేసుకుని అమలు చేస్తాము. ఆధునిక మార్కెట్ మరియు టెక్నాలజీ ట్రెండ్ లకు అనువుగా వేగవంతమైన, పూర్తి పరిశోధనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటామని మేము నమ్ముతున్నాము. మేము చెప్పిన విధంగా మా వాగ్దానం నెరవేరుస్తాము. మేము మా వ్యక్తిగత పనితనానికి బాధ్యులం మరియు చేసిన పనికి బాధ్యత వహిస్తాము.

## మన విధానం

మార్పులను అంగీకరించటం మాకు కీలకమైనది.మా కస్టమర్ లకు విలువను అందించటానికి సహాయపడే ఫ్రేమ్ వర్క్ లు. పద్ధతులు మరియు చిట్కాలు మేము నిరంతరం అభివృద్ధి చేస్తూ ఉంటాము. మేము సాంకేతికతను ఉపయోగిస్తాము మరియు మేము పని చేసే విధానం మార్చుకోటానికి సిద్ధంగా ఉన్నాము. మేము డిజిటల్ మరియు రూపాంతరం ఆధారిత సాంకేతికతలు మరియు ప్రవేశపెట్టిన పని విధానాలను అమలు చేస్తాము. దీని వలన సంస్థ మరింత బాగా పని చేస్తుంది. చెప్పినది చేయాలంటే రుజువు మరియు వ్యక్తిగత బాధ్యత అవసరం. ఇక్కడ మనం మాటలలో మరియు రాతపూర్వకంగా హామీ ఇచ్చినది ఉత్సాహం మరియు ఫలితాల ద్వారా సాధించబడుతుంది. మేము ఫలితాలను సాధించటానికి వేగవంతమైన మరియు మరింత సమర్థవంతమైన దారులు కోరటం మన పనితనంలో ప్రతిబింబిస్తుంది.

## మన నిబద్ధత

- మేము మా పని పద్ధతులలో మార్పుని ఆహ్వానించే గుణం కలిగి వున్నాము. మేము ఏమి చేస్తున్నామో మరియు ఎలా చేస్తున్నామో అనే వాటిని నిరంతరం మెరుగుపరచడం మీద దృష్టి పెడుతున్నాము.
- మేము భవిష్యత్ ట్రెండ్ లు మరియు పని విధానాలను ఆహ్వానిస్తాము. వీటిలో పని చేయించుకోవడానికి కొత్త పద్ధతులు మరియు ఉత్పాదకత మరియు సామర్థ్యం స్థాయిలను పెంచే టెక్నాలజీలు కలిగి ఉంటాయి.
- మేము అవకాశాలకు వేగంగా మరియు సమర్థవంతంగా స్పందిస్తాము. అలాగే మా అంతర్గత మరియు బాహ్య వాతావరణాలలో, వాణిజ్య, చట్టపరమైన, సాంకేతిక పరమైన, సామాజిక, విలువల లేదా రాజకీయ కోణం నుండి, ఎదురయ్యే అపాయల నుండి కూడా.
- మేము నాణ్యత విషయం లో రాజీ పడకుండా నిర్మాణాత్మక మరియు ఖర్చు ఆదా అయ్యే మార్పులను స్వాగతించి అమలు చేస్తాము.
- ఆపరేషన్స్ లో వ్యాపార ఫలితాలు మరియు ఉత్తమ ఫలితాలు సాధించటానికి అధిక చెప్పింది-చేయి నిష్పత్తితో కస్టమర్ అనుభవం మీద ఎల్లప్పుడూ దృష్టి సారించటం అవసరం.
- మేము ఎల్లప్పుడూ మమ్మల్ని మేము అధిగమించటానికి, తదుపరి ప్రాజెక్ట్ లలో ఏర్పరిచిన లక్ష్యాలు పెంచుకోవటానికి ప్రయత్నిస్తాము.
- మేము న్యాయమైన మరియు నిష్పాక్షిక విధానంలో మేము ఎలా పని చేసాములో సమీక్ష చేసుకుంటాము. ఇందుకు అవసరమైన పనుల మీద నిర్మాణాత్మక మరియు సమయానికి తగిన ఫీడ్ బ్యాక్ తీసుకుంటాము.
- ప్రభావవంతం మరియు సమర్థతకు కొలమానాలు అయిన సిస్టంలు, ప్రాసెస్ లు, వర్క్ ఫ్లోల పట్ల మేము శ్రద్ధ పెట్టటం ద్వారా గరిష్ఠ పనితనం సాధిస్తాము.
- ఫలితాల మీద దృష్టి పెట్టేటప్పుడు మేము నాణ్యమైన ఫలితాల కోసం కావలసిన ప్రాసెస్ పద్ధతులు నిర్వహిస్తాము మరియు ప్రాసెస్ మెరుగుదలకు దోహదపడతాము.

## ఎజైల్ విలువను పాటించటం గురించి కొన్ని ఉదాహరణలు

- వేగవంతమైనప్పటికీ పూర్తి అవగాహన మరియు ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవటం
- మార్కెట్ మరియు టెక్నాలజీ ట్రెండ్ లు వేగంగా అంగీకరించటం
- వేగవంతమైన టర్న్ అరౌండ్ సమయంతో కస్టమర్ కు అనువైన చర్యలు తీసుకోవటం
- డిజిటల్ మరియు రూపాంతరం ఆధారిత సాంకేతికతల మరియు పని రైతులు అమలు చేయటం
- వేగంగా నిర్ణయాలు తీసుకోవటం మరియు ప్రత్యక్ష ఫలితాల మీద దృష్టి పెట్టటం

ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ రిపోర్టింగ్ మేనేజర్ కు తెలియజేయటం లేదా మా ఎథిక్స్ హెల్ప్ లైన్ (స్పీక్ అప్)" లో లేవనెత్తటం ప్రతి ఉద్యోగి బాధ్యత. అటువంటి సందర్భంలో వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

తదుపరి వివరాల కోసం, పేజీ 40 చూడండి.

# గొంతెత్తండి !

# అలా చేయటం 'బాధ్యతాయుతమైన పని'



మనలో ప్రతి ఒక్కరి బాధ్యత **గొంతెత్తడం** ! ఈ సందర్భం లో

- MLLCOC లేదా ఏదైనా కంపెనీ విధానం యొక్క ఉల్లంఘన చూసిన లేదా అనుమానించినా
- తదుపరి చేయవలసిన పని గురించి మనకి తెలియకపోయినా లేదా అనుమానాలు ఉన్నా
- ఏదైనా నిబంధనలు లేదా కంపెనీ విధానం మనం ఉల్లంఘిస్తున్నామని మనం నమ్మినపుడు

మనలో ఎవరైనా MLLCOC లేదా ఏదైనా కంపెనీ విధానం యొక్క ఉల్లంఘన చూడటం లేదా అనుమానించటంతో సహా ఏదైనా అనైతిక ప్రవర్తన చూసినా లేదా అనుమానించినా ఒకడుగు ముందుకు వేసి మాట్లాడటం మన బాధ్యత! అంతే కాదు, ఎథిక్స్ హెల్ప్ లైన్ కు తెలపటం సరైన పని. ద మహీంద్రా గ్రూప్ (మహీంద్రా లాజిస్టిక్స్ తో సహా)కు ఒక బాహ్య ప్రపంచ సంస్థ, కాన్వర్సేన్ట్ తో భాగస్వామ్యం ఉన్నది. ఇది MLLCOC ఉల్లంఘనలకు సంబంధించిన సమస్యలు రిపోర్ట్ చేయటానికి ఒక భద్రమైన మరియు గోప్యమైన వేదికను అందిస్తున్నది. ఐ వేదిక మా దాపరికం లేని మరియు పారదర్శక సంస్కృతికి సాక్ష్యం ఏదైనా సమస్య గురించి రిపోర్ట్ చేసేటప్పుడు ఫిర్యాదులు చేయటానికి ఇది ఒక భద్రమైన, స్వతంత్ర మరియు పారదర్శక విధానం అని గుర్తు పెట్టుకోండి.

**ఏదైనా అనైతిక వ్యవహారం లేదా ఉల్లంఘనల గురించి ఇక్కడ రిపోర్ట్ చేయండి:**

టోల్ – ఫ్రీ నంబర్: **000 800 100 4175**

వెబ్ పోర్టల్: **https://ethics.mahindra.com**

## ఎథిక్స్ హెల్ప్ లైన్ యొక్క కొన్ని లక్షణాలు

| | | | |
|---|---|---|---|
| స్టేక్ హోల్డర్లు | ఉద్యోగులు<br>సప్లయర్లు<br>ఇన్వెస్టర్లు<br>ఇతరులలో, కస్టమర్లు | లభ్యత | 24 x 7 |
| భాషలు | ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు, స్పానిష్ మరియు ఇతర స్థానిక భాషలు | గోప్యత | అత్యధిక |

### ఫిర్యాదు ఎలా చేయాలి?

- **ఫోన్ చేయండి:** రిపోర్ట్ చేసే వ్యక్తి హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చేయవచ్చు. దానికి కన్వెర్సెంట్ ప్రతినిధులు సమాధానం ఇస్తారు. ఫిర్యాదు పోర్టల్ పై రికార్డ్ చేయబడుతుంది మరియు అధికారిక వ్యక్తి దాన్ని పోర్టల్ నుండి అందుకుంటారు.
- **పోర్టల్ ఉపయోగించి:** https://ethics.mahindra.com ర్టల్ ఉపయోగించి ఫిర్యాదు చేయండి  ఈ పని కోసం మాచే అధికారం ఇవ్వబడిన వ్యక్తి పోర్టల్ నుండి ఈ ఫిర్యాదు అందుకుంటారు.
- పరిష్కరించాల్సిన ఫిర్యాదు కోసం వివరమైన నిజమైన రుజువు జత చేయండి.
- గుర్తు తెలియని ఫిర్యాదులు హెల్ప్ లైన్ పై ఫైల్ చేయవచ్చు తగినంత నిజ నిర్ధారణ సమాచారం మరియు డేటా ఉంటేనే వీటిపై పరిశోధన చేస్తారు.

### ఒకసారి ఫిర్యాదు చేసిన తరువాత అది ఏమవుతుంది?

- సంబంధిత కమిటీ ఫిర్యాదు మరియు అందజేసిన సాక్ష్యం పరిశీలిస్తుంది.
- శిక్షణ పొందిన పరిశోధకులు కేసును పరిశోధిస్తారు మరియు సంబంధిత కమిటీ కి వివరమైన రిపోర్ట్ పంపుతారు.
- ఫిర్యాదులు పరిష్కరించే యంత్రాంగం ద్వారా ఏర్పరిచిన వాటిననుసరించి చేపట్టవలసిన చర్యల గురించి కమిటీ నిర్ణయం తీసుకుంటారు.
- ఫిర్యాదు చేస్తే గోప్యత ఉంటుందని మరియు ప్రతీకార చర్య ఉండదని నిర్ధారించటమైంది
- ఆరోపణలు ఎదుర్కుంటున్న వ్యక్తికి న్యాయంగా వాదన వినిపించే అవకాశం ఇవ్వబడుతుంది.
- పనికి రాని కేసులు మరియు తగినంత మరియు సరైన సాక్ష్యాలు ఇవ్వకుండా తప్పుడు ఉద్దేశ్యాలతో చేసిన కేసులు మూసివేయబడతాయి.




# దీప స్తంభాన్ని అనుసరించటం

మీరు మహీంద్రా లాజిస్టిక్స్ ప్రపంచం లోకి అడుగు పెట్టగానే MLLCOC మీరు జీవితాంతం ఒక ప్రొఫెషనల్ గా మరియు కంపెనీలో మొదలు పెట్టిన ప్రయాణానికి సహకరించి వెలుగు నిచ్చే దీప స్థంభం లాగా దారి చూపుతుంది.

వ్యాపారాన్ని, దాని వివిధ కార్యకలాపాలని మరియు స్టేక్ హోల్డర్ల సమూహాన్ని నిర్వహించటం తేలికైన పని కాదు. అన్ని సమయాలలో ఏది మంచిదో ఎవరికీ తెలియదు. అందుకే MLLCOC మీకు నైతిక విలువల దిక్సూచిగా పని చేసి సరైన దారి లోకి నడిపిస్తుంది.

మీరు ఎప్పుడైనా దారి తప్పినట్లు మీకు అనిపిస్తే, ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉంటే MLLCOC నుండి సలహా తీసుకోండి. ఎందుకంటే అది మిమ్మల్ని సరైన దిశలో వెలుగు వైపు నడుపుతుంది.

కలిసి నిబంధనావళి పాటిస్తూ, మనం అందరి ఉత్తమ ప్రయోజనాల కోసం పని చేయటం లో విజయం సాధిద్దాం మరియు మనకి ముఖ్యమైన వారి నమ్మకాన్ని గెలుద్దాం.



Mahindra
LOGISTICS

మహీంద్రా లాజిస్టిక్స్
లిమిటెడ్ మహీంద్రా టవర్, పి. కే. కుర్నే చౌక్, వర్లి,
ముంబయి – 400018 మహారాష్ట్ర ఇండియా



/concept and design at AICL (hello@aicl.in)